


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 11 డిసెంబర్ 2024 16 పేజీలు


# కంపు కొడుతున్న జగిత్యాల కలెక్టరేట్

- దుర్గంధభరితంగా మరుగుదొడ్లు
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు





**సూర్య జగిత్యాల**

జగిత్యాల కలెక్టరేట్‌లో మరుగుదొడ్లు నిర్వహణ సరిగా లేక కంపు కడుతున్నాయి. నెలల తరబడి శుభ్రం చేయని విదంగా కనిపిస్తున్న మరుగుదొడ్లు, మూత్రశాలలు చూస్తుంటే వాంతులు కావడం ఖాయమని కలెక్టరేట్‌కు ఆయా పనుల నిమిత్తం వచ్చే ప్రజలు విసుక్కుంటున్నారు. జిల్లా పాలనాదికారి కార్యాలయంలోనే మరుగుదొడ్లు, మూత్రశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం కార్యాలయ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని పలువురు (మిగతా 2లో)



# నిద్రా వ్యవస్థలో నిఘా నేత్రాలు

- రోడ్డు వెడల్పుతో పనిచేయని సీసీ కెమెరాలు
- సహకారం అందించేది ఎవరు!

2లో

**సూర్య, సెంటినరీ కాలనీ**

## 31లోగా టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్‌కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్‌లో ఉన్న ఆక్షన్ ధాన్యంపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్ 2022-23 కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60% ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చెయ్యడం జరిగింది, పెండింగ్ ఉన్న 40% నిర్దేశిత గడువు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు వారికి కేటాయించిన టెండర్ ధాన్యాన్ని (మిగతా 2లో)



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై రాణించడానికి పారమితలో భాగస్వామ్యం ఎంతగానో ఉపయోగపడుతుంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అంతర్జాతీయ వేదికపై రాణించడానికి ఈ భాగస్వామ్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై మాట్లాడేలా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న పారమిత విద్యాసంస్థలను అభినందనలు అని జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి అన్నారు. మంగళవారం పారమిత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి టెడ్ టాక్ ఎంపిక పోటీలో కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి ఆధ్వర్యంలో జల్లా విద్యాశాఖ, పారమిత విద్యా సంస్థలకు మద్య జరిగిన ఒప్పందంలో భాగంగా 10-12-2024 వ తేదీన స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించ మని టెడ్-క్యూరేటర్ హన్మంతరావు తెలిపారు. ఈ ఒప్పందంలో



భాగంగా పాఠశాల స్థాయిలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొనగా మండల స్థాయికి 69 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ 69 మందికి పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో మందల స్థాయి పోటీలు నిర్వహించంగా అందులో 40 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. జిల్లాస్థాయికి ఎంపికయిన 40 మంది విద్యార్థులకు పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత వారం రెండు రోజుల పాటు ఉచిత వసతితో కూడిన శిక్షణను అందిం చారు. ఈ రోజు జిల్లా స్థాయిలో 40 మంది విద్యార్థులకు జరిగిన పోటీలలో ఎంపికైన 20 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సంవత్సరము పారమిత టెడ్ క్లబ్ వారిచే శిక్షణ ఇస్తారు. విద్యార్థులు ఎంచుకున్న విషయాల్లో సమగ్ర అధ్యయనం (మిగతా 2లో)



## డిసెంబర్ 12 లోపు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను సమర్పించాలి

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



# డిసెంబర్ 12 లోపు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను సమర్పించాలి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల పై ఉన్న అభ్యంతరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిసెంబర్ 12 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 260 గ్రామాలలోని 2268 వార్డులలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలను గుర్తించి డ్రాఫ్ట్ జాబితా విడుదల చేశామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 12 లోపు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 200 ఓటర్ల వరకు 1734 పోలింగ్ కేంద్రాలు , 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు ,650 ఓటర్ల వరకు 76 పోలింగ్ కేంద్రాలు, మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ వివరాలను పార్టీల కార్యకర్తలకు అందజేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు సందేహాలు ఉంటే డిసెంబర్ 12 లోపు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 13న అభ్యంతరాల పై సంబంధిత మండలాల ఎంపీడీఓ అధికారులు ప్రూట్ ని పూర్తి చేసి నివేదిక అందించాలని, డిసెంబర్ 16 లోపు జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది నిర్ణయం తీసుకొని డిసెంబర్ 17న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీఓల ద్వారా తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సి.హెచ్ ప్రకాష్, టిఆర్ఎస్ ప్రతినిధి రాజన్న, భాజపా ప్రతినిధి గోపి, సిపిఎం ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి , వివిధ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నిద్రావస్థలో నిఘా నేత్రాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో నిఘా నేత్రాలు పనిచేయడం లేదు. పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని కలవచర్ల నుండి రామయ్య పల్లె వరకు విస్తరించి ఉన్న ఈ మండలం లో ప్రస్తుతం సి.సి కెమెరాలు ఎక్కడ కూడా పనిచేయడం లేదని తెలిసింది. సెంటినరీ కాలనీ, పన్నూరు, రత్నాపూర్, రాం నగర్, కలవచర్ల, బేగంపేట, నాగపల్లి,లద్నాపూర్, ఆదివారం పేట, రాజాపూర్,బుధవారం పేట వరకు విస్తరించి ఉన్న గ్రామ గ్రామాలలో నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయి. ఎన్నో రోడ్డు ప్రమాదాలను, ఇతరత్ర ప్రమాదాలను, అరాచక సంఘటనలను ఈ నిఘా నేత్రాలు కనిపెట్టి ఎంతో సహకరించాయి. కాగా ఈ మధ్యకాలంలో పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి వెడల్పు లో భాగంగా విద్యుత్ స్తంభాలు తొలగించడంతో పాటు, వైర్లు తెగిపోవడంతో సీ.సీ కెమెరాలు పనిచేయకుండా పోయాయి, గత ఐదు నెలలుగా సీ.సీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసింది. ప్రధాన రహదారిలో అక్కడక్కడ వ్యాపారస్తులు దుకాణాల ముందు పెట్టుకున్న సీ.సీ కెమెరాలు మినహా ఒక్క సీసీ కెమెరా కూడా పనిచేయడం లేదని తెలిసింది.గతంలో అన్ని గ్రామాలలో సర్పంచులు ఉండటంతో వారి సహకారంతో పాటు వ్యాపారస్తుల, గ్రామస్తుల సహకారం తీసుకొని పోలీసులు సీ.సీ కెమెరాలు ఏర్పాటు లో భాగస్వామ్యం చేశారు. కానీ నేడు సీ.సీ కెమెరాలు పనిచేయకపోవడంతో వాటి మెయిం ఓటౌనెన్స్ చాలా ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం వైర్లు తెగిపోవడంతో పాటు బాక్సులు చెడిపోయి ఉన్నాయి.నిఘా నేత్రాల నిద్ర తొలగాలంటే లక్షలాది రూపాయలు రిపేర్లకు, వైర్లకు అయ్యే అవకాశం ఉంది. దీంతో వీటి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సీ.సీ కెమెరాలు లేకపోతే ఎదురయ్యే ఇబ్బందుల గురించి పోలీసులు ఎన్నోమార్లు తమ సందేశాలలో తెలియజేశారు. ఒక సీ.సీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని తెలిసిన విషయం విధితమే. కాగా రామగిరి మండలంలోని పైన పేర్కొన్న గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో, వాటిని నిద్రావస్థ నుండి మేల్కొలిపే వారి కోసం సీ.సీ కెమెరాలు వేచి చూస్తున్నాయి.

# విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -క్రీడాలతో మానసికోలాసం - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**

విద్యార్థులు చదువుతోపాటు ప్రత్యేకంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న విద్యార్థులను క్రీడాకారులలో ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామస్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. 2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్



ఉపయోగపడుతోందన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.విడతల వారీగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య ,సత్తు కనుకయ్య, పడాల రాజన్న,బుర్గు గంగన్న,జాగిరపు శ్రీనివాసరెడ్డి ,రోమాల రమేష్ ,గునుకొండ బాబు ,గుజ్జుల బాపురెడ్డి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి సిరిసిల్లకు పేరు తేవాలి

## - మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల ప్రాంతంలోని యువతీ యువకులు క్రీడల్లో రాణించి సిరిసిల్ల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మునిసిపల్ లెవెల్ సీఎం కప్ 2024 క్రీడా పోటీలను మంగళవారం స్థానిక కాలేజీ గ్రౌండ్లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ పోటీలు యువతి యువకుల్లో ఉత్సాహాన్ని




పెంపొందిస్తాయి అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. మున్సిపల్ లెవెల్ లోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా సిరిసిల్ల ప్రాంత క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ , మున్సిపల్ కమిషనర్ డి. లావణ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఏఎంసి చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు దేవత ప్రభాకర్, తిరుపతి, జగన్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# 31లోగా టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి

*(మొదటి పేజి తరువాయి)*

వెంటనే బిడ్డరుకు అప్పగించాలని, ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.టెండర్ ప్యాడి గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై రాణించడానికి పారమితలో భాగస్వామ్యం ఎంతగానో ఉపయోగపడుతుంది

*(మొదటి పేజి తరువాయి)*

చేయడం, పుస్తక పఠనం, పరిశోధనలు చేయడం, బహుకరణలో మెళకువలు నేర్చుకోవడానికి పారమిత ఎడ్, టెడ్ క్లబ్ ప్రత్యేక శిక్షణ ఇస్తాయి. ఎంపికైన విద్యార్థులకు శిక్షణతో పాటు పుస్తకాలు, అంతర్జాల సౌకర్యం, ఉచిత భోజన, వసతి గృహ సదుపాయాలు కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి, జిల్లా ఉపపాలనాధికారి లక్ష్మీ కిరణ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రభాకర్ రావు మండల విద్యాధికారి గంగాధర, వివిధ మండలాల విద్యాధికారులు, పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు, టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, న్యాయ నిర్ణేతలు గా టి.యస్.వి. రమణ, ఆర్య శ్రీ, పరీక్షిత్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న జగిత్యాల కలెక్టరేట్

*(మొదటి పేజి తరువాయి)*

విమర్శిస్తున్నారు. ఐడివోసి లోని రెండవ అంతస్థులో పురుషుల మరుగుదొడ్లు దుర్వాసన వేస్తూ అటు వైపు వెళ్ళాలంటేనే ఉద్యోగులు కూడా జంకుతున్నారు. ఇక్కడ ఉన్న డిఎస్వో, డిఎం సివిల్ సప్లయ్, ఉద్యానవన శాఖ తదితర కార్యాలయ ఉద్యోగులు మొదటి అంతస్తు లేదా గ్రౌండ్ ఫ్లోర్ లోని మూత్రశాలలకు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రం చేపించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ట్రామా కేర్ అస్పత్రి మంజూరుకు కృషి చేస్తా

## - ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య, వెల్గటూర్**

వెల్గటూర్ మండలంలో అధునాతన వైద్య పరికరాలు,నిష్ణాతులైన వైద్య సిబ్బంది గల ట్రామా కేర్ అస్పత్రి మాజూరు కు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.సుదీర్ఘకాలం తరవాత వెల్గటూర్ మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరైనా 108 వాహనాన్ని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తో కలిసి విప్ అడ్లూరి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వెల్గటూర్ మండలంలో కోటిలింగాల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం ఉన్న గత ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించడంలో విఫలమైందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో మండల ప్రజల అత్యవసర సేవలకై 108 వాహనాన్ని సమాకుర్చమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, హెల్త్ మినిస్టర్ దామోర రాజానర్సింహా కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాయపట్నం నుండి కరీంనగర్ రాష్ట్ర రహదారి పై ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని,ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయే వారి సంఖ్య తో పాటు శాశ్వత అంగవైకల్యం పొందుతున్న వారి సంఖ్య పెరుగుతుందని, ప్రమాద భాదితు లకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారాని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల్లో గాయపడిన వారికీ వేగంగా వైద్య సేవలు అందించడానికి గత ప్రభుత్వం ఇతనల్ ప్రాజెక్టు ప్రపోజల్ చేసిన స్థలంలో అందరికి అందుబాటులో ఉండేవిధంగా ట్రామా కేర్ సెంటర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు విప్ తెలిపారు.ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు అడ్లూరి తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డాక్టర్ రీతూ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్వరూప, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, సందీప్ రెడ్డి, అనుమాల మంజుల, పూదరి రమేష్, గంధ్ర శ్రీకాంత్ రావు, మేరుగు నరేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 11 డిసెంబర్ 2024




# అసెంబ్లీ ఆవరణలో నిలిపిన తెలంగాణ తల్లి కాదు చేతి గుర్తు తల్లి

**- విగ్రహాలు మార్చితే చరిత్ర కాదు**

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్**

**సూర్య,ఇల్లంతకుంట**

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసి ఆవిష్కరించిన తల్లీ తెలంగాణ తల్లి కాదని, ఆమె చేతి గుర్తు తల్లీ అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల బి ఆర్ ఏస్ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా తెలంగాణ తొలిముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర్ రావు తీసుకొచ్చిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఒక చేతిలో బతుకమ్మ, గద్వాల, పోచంపల్లి నేతన్నల కృషి చూపించే పట్టు చీర, కరీంనగర్ వెండి మట్టెలు, మెట్ట పంటలకు చిహ్నంగా మక్కకంకులు ఉండేవని కోహినూర్ వజ్రంతో కిరీటంతో పాటు వడ్డాణం, జరీ అంచుచీర, నిండైన కేశ సంపదతో



తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విగ్రహం రూపురేఖల్లో మార్పులుచేర్పులు చేశారని ఆకు పచ్చ చీరలో తెలంగాణ తల్లి విగ్రహం ఉందని,అయితే ఇందులో బతుకమ్మ కనిపించలేదని అన్నారు.విగ్రహ నమూనా బయటికొచ్చినప్పటి నుంచే ఇది తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్ర అని వాదిస్తూ వచ్చిందన్నారు.తెలంగాణ ఆత్మగా భావించే బతుకమ్మ లేకుండా విగ్రహాన్ని ఎలా రూపొందిస్తారన్నారు. తెలంగాణ తల్లి మన అస్తిత్వ ప్రతీక అని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం అంటే తెలంగాణ స్ఫూర్తిని అవమానించడమేనన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ గతంలో బి ఆర్ ఏస్ ప్రభుత్వమే జిల్లెల్ల X రోడ్డు నుండి ఇల్లంతకుంట వరకు డబుల్ రోడ్డు, ఇల్లంతకుంట నుండి సిద్దిపేట వరకు ఫోర్ వే లైన్ ను మంజూరి చేసినట్లు గుర్తు చేశారు.వాటి పనులను మీరు త్వరలో మొదలు పెట్టాలని అలాగే పెద్దలింగాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తొందరగా ప్రారంభించి ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మేన్ సిద్దం వేణు,ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మెన్ రొండ్ల తిరుపతి రెడ్డి,డైరెక్టర్లు,జిల్లా, మండల, గ్రామ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు,బి.ఆర్ఎస్.పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల అరెస్ట్ ప్రజాస్వామికం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఆశా వర్కర్స్ యూని యన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ధర్నా కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లలు,సిఐటియు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్ల అరెస్ట్ ప్రజాస్వామికమనీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరి ంచకుంటే ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురి కాక తప్పదనీ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం18 వేలు,పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కరోనా సందర్భం లో ఆశా వర్కర్లు అన్ని తామై కరోనా వారియర్స్‌గా ముందుండి ప్రజల ప్రాణాలను కాపాడారని ఆ సందర్భంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్స్‌గా ప్రకటించిందనీ, ఈ ప్రభుత్వాలు వారి సేవలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమే ష్, సిఐటియు సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, చంద్రకళ, లావణ్య, ఆశా వర్కర్లు ఉన్నారు.

## మన ఊరు- మన నర్మాల వాట్సాప్ గ్రూప్ చేయూత

**- నిరుపేద కుటుంబానికి రూ.11,300/- అందజేత**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఉప్పులాయ దేవిక అనే చిన్నారి ఇటీవల మృతిచెందగా ఆ నిరుపేద కుటుంబానికి మన ఊరు- మన నర్మాల వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేసి చిన్నారి కుటుంబానికి అండగా నిలిచారు.గ్రూప్ సభ్యులు దాతల సహకారంతో అందించిన రూ.11,300/- తక్షణసాయంగా తండ్రి శ్రీనివాస్‌కి గ్రూప్ సభ్యులు అందజేశారు. మన ఊరు-మన నర్మాల గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలవాలని ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహకారాలు అందించాలని పలువురు గ్రూప్ సభ్యులు కోరారు. గ్రామంలో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు వాట్సాప్ గ్రూపు అండగా నిలవాలన్నారు.

## జిల్లా కేంద్రంలో స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం వసంత రావు ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ ఉపవైద్యాధికారి డాక్టర్. అంజలినా ఆల్ఫ్రెడ్ పిఓఎన్ హెచ్ఎన్ జిల్లా కేంద్రంలోని స్కానింగ్ సెంటర్ లోని రికార్డులను, స్కానింగ్ మిషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ పిసిపిఎన్ డిటి యాక్ట్ నిబంధనల ప్రకారం గర్భస్థ పూర్వ పిండ స్కానింగ్ పరీక్షలు రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిబంధనలు అనుసరించి పరీక్షలను నిర్వహించాలని,పిసిపిఎన్డిటి బోర్డులను, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను గోడలపై ప్రదర్శించాలని సూచించారు.లింగ నిర్ధా రణ చేసినట్లు రుజువైతే వెయ్యి రూపాయలు జరిమానాతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందనీ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్ స్కా నింగ్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల,చింతూజు భాస్కర్ డిప్యూటీ డెమో రాజ్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

**- సోనియా గాంధీ మెప్పుకోసమే తెలంగాణ తల్లి విగ్రహం మార్పు**

**- బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఏడబోయిన రత్నాకర్**

**సూర్య, గంభీరావుపేట**



మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఏడబోయిన రత్నాకర్ ఆధ్వర్యంలో యూత్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి క్షిరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాచ మర్యాదలతో మార్చిన తెలంగాణ తల్లి రాజీవ్ గాంధీ విగ్రహాలను గాంధీభవనకు పంపిస్తామని హెచ్చరించారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ అని బతుకమ్మ లేకుండా చేసి తెలంగాణ అస్తిత్వాన్నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కించపరిచాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి, యూత్ నాయకులు సందీప్, అర్జున్, మహేందర్, శంకర్, పెద్దవేని వెంకటి, గోగు లింగం, రాజనర్సు, రవి, శ్రీధర్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 లోగా సీఎంఆర్ ఇవ్వాలి

**- రైస్ మిల్లర్లతో సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



ఈ నెల 15 వ తేదీలోగా పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇవ్వడం, ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యానికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ అందజేయడంపై జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని కొందరు బాయిల్డ్, రా రైస్ మిల్లర్ల నుంచి గత ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇంకా పెండింగ్ ఉందని తెలిపారు. ఆయా రైస్ మిల్లర్లు ఈ నెల 15 వ తేదీలోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పెంచమని తెలిపారు. ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యాన్ని తమ మిల్లుల్లో దించుకున్న యజమానులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఏ రైస్ మిల్ యజమాని ఎంత ఇవ్వాలో అధికారులు తెలిపారు.ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు, అధికారులు పాల్గొన్నారు.

## గూడ్స్ ఆటో యూనియన్ ఎన్నికలు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గూడ్స్ ఆటో యూనియన్ ఎన్నికల లో అధ్యక్షుడు రెడ్డి పర్శరాములు, ఉపాధ్యక్షుడు కందికట్ల సాయి, ప్రధాన కార్యదర్శి రంగు బాల రాజు, క్యాషియర్ బొద్దుల గణేష్,సహాయ కార్యదర్శి గౌరవేని రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి సభ్యులు శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రెడ్డి పర్శరాములు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడ్స ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ చూపాలి

**- మండల ప్రత్యేక అధికారి వినోద్**

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వాలీబాల్ ఆటతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. జెడ్పి సీఈవో, ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థి క్రీడాకారుడుగా ఎదిగి జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడలలో పాల్గొనడం వల్ల స్నేహభావం పెరుగుతుందని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్నటువంటి క్రీడాకారులు పరిచయాలు ఏర్పరచుకోవడంతో మెలకువలను నెమరు వేసుకోవడం జరుగుతుందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, పంచాయతీ అధికారి శ్రీధర్,మండల విద్యాధికారి శ్రావణ్,ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బోలుమాల శంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాగుల వంశీ,కొడగాని వెంకటేష్, కార్యదర్శి శేఖర్,ఆయ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంబులెన్సు ప్రారంభించి మండల ప్రజల ఇబ్బందిని తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ప్రజల ఎన్నో సంవత్సరాల కోరిక ప్రత్యేక అంబులెన్సు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో కొత్త అంబులెన్సు వాహనం కొడిమ్యాల మండల ప్రజలకు మంగళవారం నుండి అందుబాటులోకి రానుంది. ప్రభుత్వం కేటాయించిన నూతన అంబులెన్సు వాహనాన్ని పూడూర్ ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గతంలో ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే జగిత్యాల నుండి మల్యాల నుండి వచ్చేవరకు క్షతగాత్రులు ఎదురుచూసే పరిస్థితి ఉంటుండే అది దృష్టిలో ఉంచుకొని కొడిమ్యాల మండలానికి ప్రత్యేక అంబులెన్సు వాహనం అందుబాటులోకి తీసుకరావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగ అంబులెన్సు ఏర్పాటు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ప్రభుత్వాన్ని మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, మండల వైద్య అధికారి పరమేశ్వరి, డాక్టర్ రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ ఛైర్మెన్ మెన్నేని రాజానర్సింగరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, పిసిసి సభ్యులు కార్యవర్గ గోగూరి మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కదారి మల్లేశం, భూషణ్ రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ముత్యం శంకర్, అయిలయ్య, జామల్పూరి రాజేందర్, అబ్బిడి లక్ష్మారెడ్డి, దుమాల నర్సయ్య, కోలకాని సత్యం, రాజమల్లు, చీకట్ల మహేష్, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.





## రాజ్యాంగాన్ని రక్షిస్తేనే హక్కులకు రక్షణ

**- సహజ హక్కుల తర్వాతే అన్ని హక్కులు**

**- అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకల్లో మాడ భూషి శ్రీధర్**

**సూర్య, జగిత్యాల అర్బన్**

భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే మన హక్కులకు రక్షణ ఉంటుందని జాతీయ సమాచార కమీషన్ రిటైర్డ్ కమిషనర్, జాతీయ విద్యావేత్త మాడభూషి శ్రీధర్ అన్నారు. జగిత్యాల జిల్లా చలిగల్ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ నరింహ ఫంక్షన్ హాల్లో మంగళ వారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.జి.వో) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావుతో పాటు మాడభూసి శ్రీధర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ మానవులకు సహజ హక్కులే ఎక్కువగా ఉంటాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టపరమైన హక్కులు వచ్చాయని వివరించారు. హక్కులు అడిగితే వస్తాయి తప్పా మౌనంగా ఉంటే ఏ హక్కు దరిచేరదు అని వివరించారు. మానవులలో ప్రశ్నించే తత్వం పెరుగాలని, జవాబు అడిగితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. యావత్ ప్రపంచంలో హక్కులను అడిగి పొందే హక్కు కేవలం భారత దేశంలోనే ఉందని వివరించారు. అది కూడా భారత రాజ్యాంగ పరంగా వచ్చిందన్నారు. సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు, నిర్మాణం, సంస్థ సేవలు, ఇప్పటివరకు సంస్థ అభివృద్ధి చెందిన తీరు, అనతికాలంలోనే సాధించిన విజయాలను వివరించారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.జి.ఓ)ను విస్తరించ నున్నట్లు ఆయన తెలిపారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.లక్ష్మా రెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి, సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల సందీప్, కార్యదర్శి నాగరాజు, సేర్ప్ ఐ.ఓ. శ్రీనివాస రావు, లంక దాసరి శ్రీనివాస్, రమేష్, అస్గర్ ఖాన్, గౌరిషెట్టి చంద్ర శేఖర్, హరిశంకర్, అప్పం చిన్నారెడ్డి, కొక్కుల ప్రభాకర్, ప్రశాంత్ రావు, కాసారాపు శంకర్ గౌడ్, డా. నక్క రాజు, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం సంస్కృతి సాంప్రదాయాలను కాలరాస్తుంది

**సూర్య, రాయికల్**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాలరాస్తుందని జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాయికల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేల అతిపెద్ద అపచారం చేసిన సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి,కానీ తల్లుల విగ్రహాలు కాదని అన్నారు. మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమని ఆమె అన్నారు.తెలంగాణ నా కోటి రతనాల వీణ అని మహాకవి దాశరథి అన్నట్లుగానే నాడు ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక మంది మేధావులు, తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమకాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని,కేసీఆర్ మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన,సోయి లేని వ్యక్తి నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల,పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్,ఎలిగేటి అనిల్ కుమార్,మాజీ ఏఎంసి ఛైర్మన్ మారంపెల్లి రాణి, మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, పట్టణ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, సాయి కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మోర వెంకటేష్, కంటే గంగారాం,దొంతి నాగరాజు, నీరటి శ్రీను, రమాపతిరావు, సంతోష్ రావు, బాబా,రాంచంద్రం, సోహైల్, కొంపెల్లి రాజమౌళి, రాజేందర్ గౌడ్, గంగారెడ్డి, బబ్లు, రొట్టె శ్రీనివాస్, లక్ష్మీ,మూజాహిత్, వెంకటేష్ నాయక్, సోమన్న, కుమార్, చంద్ర గౌడ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య, పెగడపల్లి**



గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యం అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ క్రీడాకారులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి ప్రపంచస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని, నైపుణ్యం గల క్రీడాకారులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ ఎంఈ ఓ సులోచన, డిప్యూటీ తహసిల్దార్ రాజ శేఖర్, మండల పలు పార్టీల నాయకులు బుర్ర రాములు గౌడ్, చాట్ల విజయభాస్కర్, సంది మల్లారెడ్డి, కదారి తిరుపతి రవి నాయక్,చెట్ల కిషన్, గంగుల కొమురెల్లి, ఇరుగురాల భూమేష్, బొమ్మెన వినోద్ శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల సూచనలతో పంట సాగు చేస్తే అధిక లాభాలు

**- ఎంఏవో జ్యోతి**

**సూర్య, కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. యాసంగిలో కూరగాయల సాగు వాటి యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. యాసంగి కూరగాయల సాగు లో భాగంగా టమాటా పంటకు సంబంధించిన సందేహాలను శాస్త్రవేత్తలతో పూడూరు సొసైటి ఛైర్మన్ బండ రవీందర్ రెడ్డి పూడూరు గ్రామానికి చెందిన రైతులు వెల్మల రాంరెడ్డి భీరయ్యలు మాట్లాడి తెలుసుకొని వారి అనుభవాలను శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వెదజల్లు పద్ధతిలో సాగు చేసినటువంటి కుంభం గోపాల్ రెడ్డి వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి సందర్శించి రైతు కుంభం గోపాల్ రెడ్డి తో మాట్లాడి తగు సూచనలు చేశారు.

**- ప్రతి ఒక్కరైతు రైతు నేస్తంలో పాల్గొనాలి ఎంఏవో జ్యోతి**



మండల వ్యవసాయ శాఖ అధికారిణి పర్లపల్లి జ్యోతి మాట్లాడుతు ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది మండలం లోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని శాస్త్రవేత్తలు చెప్పే నూతన వ్యవసాయ విధానాల ద్వారా పంట సాగు సరిగ చేసుకొని అధిక దిగుబడులు పొందాలని మండలం లోని అన్ని గ్రామాల రైతులను మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో పూడూరు ప్యాక్స్ ఛైర్మన్ బండ రవీందర్ రెడ్డి, పూడూరు మాజీ సర్పంచ్ వెల్మల రాం రెడ్డి, ఏఈఓలు గ్రీష్మ, రాజేష్, శ్రీలత, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం

**సూర్య, కోరుట్ల టౌన్**



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసన్ని కలిగిస్తాయని మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో సిఎం కప్ ఆటల పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు దేహదారుడ్యాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డమీది పవన్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఎంపిడిఓ ఓదెల రామకృష్ణ ,ఎంఇఓ, పిఈటిలు,పట్టణ నాయకులు, మున్సిపల్ సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 11 డిసెంబర్ 2024




# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### - పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య మంథని**

మంథని మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని మండలంలోని పవర్ హౌస్ కాలనీ, అంగళూరు, గుంజ పడుగు, నాగారం గ్రామాలు, రామగిరి మండలంలో సుందిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.



ధాన్యం తేమ శాతం రెగ్యులర్గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి పేరు కోలిండియా స్థాయిలో నిలుపుదాం

### - కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు ప్రారంభం
### - ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను మంగళవారం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో 6 బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1&2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు వారితో పాటు మరొక ముఖ్య అతి థిగా హాజరైన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జన రల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి,జూపక రాంచెదర్, మందల రామచంద్రారెడ్డి (ఎమ్.ఆర్.సీ.రెడ్డి), అధికారుల సంఘం అధ్యక్షుడు చిట్టి. వెంకటరమణ, ఎస్వోటు జీ.ఎం లు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పోకిరి శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్, డీ.వై.పీ.ఎం గుర్రం శ్రీహరి,మతిని హుస్సేన్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కే.వీ.నరసింహ రెడ్డి, ఇతర అధికా రులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకా రులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేత కౌశిక హరి జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులు కౌశిక హరి జన్మదిన వేడుకలను పెద్దపల్లిలో ముత్యం లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.పట్టణంలోని స్ఫూర్తి మాన సిక వికలాంగుల కేంద్రంలో మంగ ళవారం కౌశిక హరి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అందరికీ అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న కౌశిక హరి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు.ఆయన జన్మదిన వేడుకలను స్ఫూర్తి కేంద్రంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు, విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కేతిరెడ్డి పవన్ రెడ్డి,లవన్ కుమార్, శ్రీనివాస్, క్రాంతి, బాలు, కన్న స్వామి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## పశువుల ఫెర్టిలిటీ క్యాంపు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశుగనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో 30 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మెట్టు సమ్మయ్య, పశు వైద్య సహాయకులు వేముల సంపత్,సూపర్ వైజర్ జాని పాషా, గోపాల మిత్ర కలవల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కలవచర్లలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేశారు. గ్రామ ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, బొంకూరి పోశం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి ఫ్లెక్సీ కి క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం తెలంగాణ విగ్రహం మార్పు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాపతి శేఖర్, రెండ్ల కుమారస్వామి, రెండ్ల అశోక్, మెట్టు కిష్టయ్య, తాటి శంకర్, బూడిద మంగ, సైండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మేక మృతి

### - రూ. 20 వేల నష్టం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మేడోకొండ మహేష్కు చెందిన మేక మంగళవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మేకలను మేడిపల్లి శివారులోని కనవేన. సదానందం పొలం వద్ద మేపుతుండగా, అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో మేక అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ. 20 వేలు ఉంటుందని యజమాని మహేష్ తెలిపారు. విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ మెన్ బండారి శివ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు తరచు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసి కొల్లాసం తో పాటు శారీరక ఏర్పడుతుందని తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఎంఈఓ సిరిమల్ల మహేష్లు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీఎం 2024 కప్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖో ఖో ఆటోలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు ఓటమిని రేపటి విజయం కోసం మలుచుకోవాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు ఏకాగ్రతతో పాటు స్నేహభావము పెరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో



పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సునీత, కొత్తిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, బండి కుమార స్వామి, సారయ్య, మణిమాల, కృష్ణవేణి, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

### నేడు జేఎన్టీయూ కళాశాలలో
## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

### - ఎంపీడీఓ శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో బుధవారం రామగిరి మండల స్థాయి చీఫ్ మినిస్టర్ (సీఎం) కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ బద్రి శైలజరాణి తెలిపారు. కబడ్డీ పురుషులకు, మహిళలకు, ఖోఖో పురుషులకు, మహిళలకు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు వాలీబాల్ క్రీడలు నిర్వహించబడునని ఆమె తెలిపారు.

## జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మెన్గా మిట్ట తిరుపతి

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీ టీసీ సభ్యుడు మిట్ట తిరుపతిని మంగళవారం నాడు పెద్దపెల్లి జిల్లా మానవ హక్కుల సంగం ఛైర్మెన్ గా నియమిస్తూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ కుమార్ గారి చేతుల మీదుగా హైదరాబాద్లో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూపెల్లి తిరుమలరావు, కస్తూరి లక్ష్మారెడ్డి, మేడా రం ఫ్యాక్స్ డైరెక్టర్ సమంతుల, రాజమల్లు, జిల్లా డైరెక్టర్ హరీష్, కన్నా, తిరుపతిలు పాల్గొన్నారు.

## ఆర్ టీ సి ప్రయాణం సురక్షితం

### - డిపో మేనేజర్ నాగభూషణం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**




శభరి మల అయ్యప్ప దర్శనం కోసం వెళ్లే భక్తులు స్వాములు RTC నీ ఎంచుకుని మీ దర్శనం సకాలంలో పూర్తి చేసి సురక్షి తంగా గమ్యాస్తా నానికి చేరుస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం. నిష్టతులయినా డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి సరయిన సమయలో వారిని ఇంటికి చేర్చుతారన్నారు. పైన తెలిపిన రూట్ మ్యాప్ లెకా మీరు ఎంచుకున్న మార్గాలకు కూడా ఆర్ టీ సి బస్సు సౌకర్యం కలిపిస్తుందా న్నారు. ఇంకా వివరాలకు పైన పాంప్లెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఆలయంలో అయ్యప్ప భక్తుల మధ్య డిపో మేనేజర్ వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ గీత కృష్ణ సిబ్బంది ఎస్ ఎస్ మూర్తి పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను పెంచాలి

## - ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ - డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడానికి వైద్యులు కృషి చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకట రమణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, చెల్పూర్ పి.హెచ్.సి లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.సి.డి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్.సి.డి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని అన్నారు. టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలలో చేయవలసిన కార్యక్రమాలు



సక్రమంగా చేయాలని అన్నారు. గ్రామంలోని సర్పంచ్, ఎంపీటీసీ, మహిళా సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, కుల సంఘాల అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, అంగన్ వాడి, ఆశ, ఏఎన్ఎం, ఎం.ఎల్.హెచ్.పి లాంటి వారందరూ కలసి సమావేశాలు నిర్వహించారు. గ్రామంలోని వివిధ రకాల సంఘాల సభ్యులు, అన్ని రకాల సాధారణ ప్రజలతో సమావేశాలు నిర్వహించాలని కోరారు. టిబి పేషంట్స్ వారి కుటుంబ సభ్యులతో సమావేశం జరపాలని, వారికి అందుతున్న టిబి మందులు, టిపిటి మందులు, డిబిటి డబ్బులు గూర్చి తెలుసుకోవాలని అన్నారు. నిక్షయ్ వాహన్ రోజు ఏసిఎఫ్ క్యాంప్ పెట్టి స్ఫూటుం శాంపిల్స్ సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే, ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, గురువారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ డా. చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, డాక్టర్ మధు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, ఆరోగ్య శాఖ సిబ్బంది విజయేందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంత రాష్ట్ర కన్నపు నేరాలకు పాల్పడే దొంగ అరెస్ట్

## - చోరీ కేసును ఛేదించి,నిందింతుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఉప్పుగుండ్ల మురళీకృష్ణ తల్లి అయిన కరీంనగర్ కట్టరాంపూర్ శాతవాహన కాలనీ యందు నివాసం ఉంటుందని, గత నెల 23 వ తేదీన ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిందని రెండు రోజుల అనంతరం తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉందని, లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని టీవీ తో పాటు బీరువా సైతం పగలగొట్టబడి అందులో గల 20 గ్రాముల బంగారు ఆభరణాలు, 46 గ్రాముల వెండి ఆభరణాలు అపహారణకు గురైనవనీ, గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించి, వెంటనే కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు



మేరకు వెంటనే స్పదించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిళ్ళ కోటేశ్వర్ కేసు నమోదు చేసి, తన సిబ్బందిని అప్రమత్తం చేసి విచారణ ప్రారంభించారు. నిందితుడిని పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తుండగా మంగళవారం నాడు స్థానిక గౌతమి నగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఒక వ్యక్తి ఉన్నాడని, అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం, చెరువు గట్టు గ్రామానికి చెందిన కందుల సత్యనారాయణ ఏ సత్తిబాబు (50) గా తేలిందని అట్టి దొంగతనానికి పాల్పడ్డది తానే అని నిందితుడు ఒప్పుకోగా వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. రిమాండ్ విధించగా జైలుకు తరలించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిళ్ళ కోటేశ్వర్ తెలిపారు. ఈ కేసులో నిందితుడైన కందుల సత్యనారాయణ ఏ సత్తిబాబు 50 గతంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లో దాదాపు 20 కి పైగా కేసులు నమోదు కాబడినవని జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- చైర్ పర్సన్ గందె రాధిక**

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులు, యువతి, యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, దీనివల్ల మానసిక వికాసం, శారీరక ఎదుగుదల లభిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సిఎం కప్ హుజురాబాద్ మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాన్ని సైతం పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య, కమీషనర్ సమ్మయ్య, ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, తిరుమల, ఎస్జిఎఫ్ కన్వీనర్ సొల్లు సారయ్య, భాగ్యలక్ష్మి, అనిల్ కుమార్, రాములు, ప్రవీణ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ అథ్లెటిక్స్ అంశాలలో పోటీలు జరిగాయి.

# తెలంగాణ తల్లి విగ్రహ మార్పు సరికాదు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అధిష్టానికి వ్యతిరేకంగా కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించడం సరికాదని, ఇది ప్రజల మనోభావాలను దెబ్బ తీసినట్లు అవుతుందని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ తల్లి ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజలు పాత తెలంగాణ తల్లి రూపాన్ని గుర్తుగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా చూస్తుండగా కేవలం కేసీఆర్‌పైన కోపంతో ఆయన ఆనవాళ్లు ఉండకూడదని కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తు తో ప్రారంభించారని అన్నారు. ఇది ప్రజలంతా ఖండిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన ఒంటెత్తు పోకడలను తగ్గించుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో చట్టాలపై అవగాహన

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాధిక జైష్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మన హక్కులు ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరుశరాములు



ఆడెపు వేణు, పరుశరాములు,భాస్కర్, తిరుపతి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 12, 13 తేదీల లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమ పోస్టర్ ను మంగళవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా డప్పు కళాకారులు, గాయకులు కృషి చేశారని గుర్తు చేశారు. ఎన్నికలప్పుడు కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు మరిచిందని అన్నారు. సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు పెంచి కళాకారులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి, గాయకులు నేర్నాల కిషోర్ బృందం, కొరియో గ్రాఫర్ గిన్నారపు శాంతి రాజ్, నమిండ్ల రాజేశ్వర రావు, మోరే మధు, జంగ అనిల్ కుమార్, ములుగు నవీన్, పోతారం సంజీవ్, దానంపల్లి స్వామి, లంక దాసరి కళ్యాణ్, అంతడుపుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య, సైదాపూర్**



సైదాపూర్ మండల ఆశ వర్కరక్లను పోలీసులు మంగళవారం బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సైదాపూర్ మండల ఆశా వర్కర్లను సైదాపూర్ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కనీస వేతనం రూ 18 వేలు చెల్లించాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు తరలి వెళ్తున్న తమను అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు.

# కొయ్యకాలు కాల్చితే పంటలకు తీవ్ర నష్టం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల వ్యవసాయ శాఖ అధికారులు కొయ్య కాలు కాల్చడంపై అవగాహన కల్పించారు. రాగంపేట, గుంలపూర్, భూపాలపట్నం గ్రామాలలో రైతులకు వరి కోసిన కొయ్యకాలు కల్చవొద్దు అని సూచించారు. కొయ్య కాలు కాల్చాడం వలన భూమిలో పోషక లోపం ఏర్పడుతుందని తెలిపారు. వాయువు కాలుష్యం పెరగడం, పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు చని పోవడం తద్వారా పంట దిగుబడి తగ్గిపోవడం వంటి దుష్ప్రభావాలు కలు గుతాయ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రైతులు, వ్యవసాయ అధికారి, ఏఈవో రమ్యజ్యోస్థాన, సాయిప్రసన్న, రాజశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

# హైనా దాడిలో గేదె దూడ మృతి

**- దుఃఖములో రైతు గైని చంద్రమౌళి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి హైనా దాడిలో దాదాపు 60,000/- రూపాయల విలువ గల గేదె మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు గైని చంద్రమౌళి సోమవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద పశువులను పాకలో కటేసి రోజువారీ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లారు. మరునాడు మంగళవారం వేకువజామున 5.00 గంటలకు పాలు పితకడానికి వచ్చిన రైతు గేదె ను గుర్తు తెలియని క్రూర మృగం చంపి తిన్న ఘటనను చూసి భయాందోళనకు గురయ్యారు. చంద్రమౌళి ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలపగా, బీట్ ఆఫీసర్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. హైనా దాడి కారణంగానే గేదె మృతి చెందినట్లు బీట్ ఆఫీసర్ ధృవీకరించారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, గేదె ను కోల్పోయిన రైతు చంద్రమౌళికి ప్రభుత్వ ఆదుకొని సహాయం అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. స్పోర్ట్స్ అథారటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ లో భాగంగా మంగళవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మణ్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిచడం జరుగుతుందని తెలిపారు. గత



ప్రభుత్వం క్రీడల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చూపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. చాలా ఏళ్లుగా పిఈటీలుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని పిడీలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాన్ని తొలగించి ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ కళాశాల భవనంతోపాటు, ఐటీఐ కళాశాల భవనానికి మంత్రి శ్రీధర్ బాబుతో కలసి త్వరలో భూమి పూజ చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో విద్యార్తుల క్రీడలు, విద్యకు సంబంధించిన విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు క్రీడాకారులకు బోజన సదుపాయం అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. క్రీడలు జరిగే మూడు రోజుల పాటు విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేసిన లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, అయ్యోరి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు మాజీ మంత్రి శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారం కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో వన్ పోలీస్ స్టేషన్ ముందు తెలంగాణ తల్లి చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవీ. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,కరీంనగర్



రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కొత్తపల్లి మండల అధ్యక్షులు కాసారం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ ,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ (రెవెన్యూ) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ఈనెల7న ఓటరు జాబితా ప్రదర్శించామన్నారు. 15 మండలాల పరిధిలో మొత్తం ఓటర్లు 5,35,246 ఉండగా.. పురుషులు 2,60,889 కాగా మహిళలు 2,74,346 ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 323 గ్రామ పంచాయ తీల్డగా 320 గ్రామాల్లో 3,000 వార్డులు ఉన్నాయి. వార్డుకో పోలింగ్ స్టేషన్ చొప్పున.. 3026 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం 650 మంది ఓటర్లు దాటిన వార్డులో అదనంగా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. చింతకుంట, బొమ్మకల్ గ్రామాల్లోని వార్డుల్లో అదనంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లు ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఏర్పాటు చేస్తున్నామని.. ప్రభుత్వ భవనాలు లేని చోట రాజకీయ నేపథ్యం లేని వారి ప్రైవేటు భవనాల్లో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డీపీఓ రవీందర్.. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడు తూ.. డబుల్ ఓట్లను తొలగించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చర్యలు



తీసుకోవాలని కోరారు. రామడుగు మండలం వెలిచాల పంచాయతీ లోని గుడ్డేలుగుల పల్లిలో, కొత్తపల్లి మండలం నాగులమల్యాల పంచాయతీలోని కొత్త కొండాపూర్ లో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులు, ఓటర్లు ఇబ్బంది పడకుండా పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు మాడెపు మోహన్ (కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), నాంపల్లి శ్రీనివాస్ (బీజేపీ), వాసుదేవరెడ్డి (సీపీఐ(ఎం)), కల్ల పెల్లి రాజేందర్ (బీ ఎస్పీ), మహమ్మద్ అఖిల్ ఫిరోజ్ (ఎంఐఎం), కల్యాడపు ఆగయ్య (టీడీపీ) పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న డైరెక్టర్ ఓదెల శ్రీకాంత్

**సూర్య మల్యాల ..**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి మంగళవారం దసరా మూవీ డైరెక్టర్ ఓదెల శ్రీకాంత్ ప్రొడ్యూసర్ మూర్తి వారి మిత్ర బృందం తో కలిసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాలజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు ,జగిత్యాల జిల్లా వెల్మ సంఘం అధ్యక్షులు పోతారం సింగల్ విండో చైర్మన్ అయిల్నేని సాగర్ రావు నూకపెల్లి సింగల్ విండో చైర్మన్ చైర్మన్ మాసుదన్ రావు గుండ్లపల్లీ తాజా మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిర్మాణ, స్థానిక అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలి

## -డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ మీటింగ్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వ నిర్మాణ, స్థానిక, వాణిజ్య అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ శ్యాండ్ కమిటీ మీటింగ్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఓ నెంబర్ 3, టీజీ ఎం.డీ.సీ లక్ష్యం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఎన్ని ఇసుక రీచ్ లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ. 100 ఉండగా, రూ.160 కి పెంచాలని కమిటీ ప్రతిపాదనలు చేశారు. చెక్ డ్యాంల నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా ఇసుక తీయాలని ఆదేశించారు. పీ.సీ.బీ ఇతర శాఖల సమన్వయంతో ఇసుక తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డీ.టీ.ఓ. లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకిపాల్గొన్నారు.



# మానకొండూర్ నియోజకవర్గానికి వంద కోట్లతో కొత్త పనులు

## - నిధుల మంజూరుకు మంత్రి కోమటిరెడ్డి హామి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రకటనలో తెలుపుతు రోడ్లు,భవనాలశాఖ ద్వారా మానకొండూర్ నియోజక వర్గంలో వంద కోట్ల రూపాయలతో కొత్త పనులు చేపట్టనున్నట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులే కాకుండా కొత్త పనులకు నిధుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తి చేయించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన ఛాంబర్ లో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందజేశారు మానకొండూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, గతంలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులతోపాటు కొత్త పనులకు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు,అందుకు అవసరమైన నిధులు తదితర అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుదీర్ఘంగా చర్చించారు. మానకొండూర్ నియోజక వర్గంలో గతంలో మంజూరైన పనులు చాలావరకు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని పూర్తి చేసేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు మానకొండూర్ నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజ్ వే లపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్షా కాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.

# అసెంబ్లీ వాయిదా సిగ్గుచేటు

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్:**

ముఖ్యమంత్రి ఒకవైపు శీతాకాల సమావేశాలు ఉన్నప్పటికీ జల్సాల కోసమే జైపూర్ వెళ్లారని, అసెంబ్లీ వాయిదా వేయడం సిగ్గుచేటని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల వాయిదా పై తన నివాసంలో ఆయన మాట్లాడుతూ.... ప్రజలు సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని పక్కన పెట్టి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించకుండా వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చినప్పటికీ అసెంబ్లీ వాయిదా వేయడం సిగ్గుచేటు అన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా
# ముగిసిన 68వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నెట్ బాల్ క్రీడా చాలా ప్రాముఖ్యమైన దని, అభివృద్ధి చెందిన దేశాలలో ఆ క్రీడకు చాలా క్రేజ్ ఉన్నదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్ వి జనార్ధన్ రావు, శ్రీనివాస్ గౌడ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా మార్గదర్శకంగా నిర్వహిస్తున్నటువంటి 68 ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ ద్వారా శారీరిక ధృడత్వం పెరుగుతుందని మానసిక ఉల్లాసం పెరుగుతుం దని అభిప్రాయపడ్డారు. ఇది చాలా గొప్ప విన్నూత్న మైన క్రీడాని ఈ క్రీడలలో పాల్గొనే వారికి చాలా అవకాశాలు లభించడమే కాకుండా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటాం ని వారు చెప్పారు. మన దేశంలో సైతం నెట్ బాల్ కు చాలా ప్రత్యేకత ఉందని ఈ క్రీడలో పాల్గొనేవారు వారికి చాలా అవకాశాలు లభిస్తా యి అని వారు చెప్పారు. ముఖ్యంగా ఈ క్రీడల లో సమన్వయం గురించి తెలుసుకుంటామని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావలసినటువంటి వనరులను కల్పిస్తూ చేయూత అందించడమే కాకుండా విజయమే లక్ష్యంగా నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో అద్భుతంగా రాణిచ్చినటువంటివారు రాష్ట్రస్థాయిలోనూ అదే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని వారు సూచించారు. ప్రభుత్వం వారు క్రీడాభివృద్ధికి అనేక నిధులు వెచ్చిస్తున్నారని విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. పాఠశాలలో చాలా గొప్పగా నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు, రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను చాలా అద్భుతంగా నిర్వహిం చడం హర్షించదగ్గ విషయమని తెలుపుతూ సహకరించిన జిల్లా యంత్రాంగానికి మరియు ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నేటి పోటీలలో అండర్ 14 బాలుర ఓవరాల్ ఛాంపి యన్గా రెండో స్థానంలో ఖమ్మం మూడో స్థానంలో హైదరాబాద్, బాలికల విభాగంలో కరీంనగర్ బృందం రెండో స్థానం కైవసం చేసుకోగా విజేతలందరికీ వారు శుభాభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలోనూ అసమానను ప్రతిభనుకనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని అభినందించారు. ఓవరాల్ విజేతలు:బాలుర విభాగం: కరీంనగర్ 1వ స్థానం, మహబూబ్నగర్ 2వ స్థానం, ఖమమ్ 3వ స్థానం, బాలికల విభాగం: ఖమమ్ 1వ స్థానం, కరీంనగర్ 2వ స్థానం, హైదరాబాద్ 3వ స్థానం. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి విచ్చేసినటువంటి అధికారులు, టీం మేనేజర్లు, నిర్ణేతలు, క్రీడాకారులు పాల్గొని వారు క్రీడా స్ఫూర్తిని రెట్టింపు చేశారు.

# ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్‌లో గణిత ప్రతిభా పరీక్షలు

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం ఇల్లందకుంటలోని జిల్లా మంగళవారం పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలను మండల ఇన్చార్జి ఉపాధ్యాయులు రాజేష్ బాబు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్యాల), ప్రవీణ్ కుమార్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూజునూరు), ఏ. సురేష్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట)ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి పరీక్షకు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి పదవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థుల చొప్పున హాజరయ్యారు. ఇల్లందకుంట మండల స్థాయి జిల్లా పరిషత్ పాఠశాలల నుండి ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటకు చెందిన ఓరుగంటి గణేష్, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లికి చెందిన యం.సంతోష్, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్యాలకు చెందిన ఎం. సన్నీ, అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ప్రథమ స్థానంలో ఇల్లందుకుంట కేజీబీవీకి చెందిన యు. శ్రీ చక్ర, ద్వితీయ స్థానంలో ఇల్లందుకుంట కేజీబీవీకి చెందిన ఆర్. సంజన, తృతీయ స్థానంలో ఇల్లందుకుంట కేజీబీవీకి చెందిన ఓ.నిత్యలు జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలకు ఎంపికైనట్లు మండల గణిత ప్రతిభ పరీక్షల ఇన్చార్జి ఉపాధ్యాయులు తెలియజేశారు. వీరిని కే.రాములు మండల విద్యాధికారి, ఇల్లందకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జయప్రకాష్‌లు అభినందించారు. ఈ కార్యక్ర మానికి మండల విద్యాధికారి కె.రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జయప్రకాష్, పరీక్ష నిర్వాహకులు రాజేష్ బాబు, ప్రవీణ్ కుమార్, ఏ.సురేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిహెచ్.రామకృష్ణ, అభిలాష్,ప్రేమ్ రాజ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్(బాలికలు)లో చదువుతున్న 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్), పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బొరగాల తిరుమల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 13 సంవత్సరముల నుండి గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా ట్రస్టు నిర్వాహకులు జగదీశ్వర్ సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు, సమాజంలోని పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినం దనీయమని, మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు వెలకట్టలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిజిహెచ్ ఎం. వేల్పుల రత్నం, ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సెస్ డైరెక్టర్ మల్లేశం అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ నారాయణ హాజరై రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల పెండింగ్ సమస్యలను ఏవైనా త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామ కృష్ణ, మెంబర్ కిషన్, సెస్ డీఈ, సెస్ ఏఈలు ఉన్నారు.

## జిల్లా విద్యాధికారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇల్లంతకుంట మండలం ప్రధానోపాధ్యాయుల బృందం

**సూర్య, ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా జగన్ మోహన్ రెడ్డి ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించగా మంగళవారం ఇల్లంతకుంట మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకెను అందించి,శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదే విధంగా పాఠశాలలో ఉన్న వివిధ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. పాఠశాలలో మిడ్ డే మిల్స్ వర్కర్స్ సమ్మె చేయడం వల్ల మధ్యాహ్న భోజన నిర్వహణ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్, గాలిపల్లి, అనంతగిరి,పోత్తురు,దాచారం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,ఎండి గౌస్, మేకల పావని గాలిపల్లి, సత్యనారాయణ, స్వామి రెడ్డి,లావుడియ. శ్రీనివాస్ నాయక్,పెద్ద లింగాపూర్ ఉపాధ్యాయుడు బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,గాలిపల్లి ఉపాధ్యాయుడు నాగరాజులున్నారు.

## ఘనంగా అయ్యప్ప పడి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రిటైర్డ్ సింగరేణి కార్మికుడు బైన ఓదెలు-లక్ష్మి, ఆయన కుమారుడు బైన సంపత్-సాయి ప్రియాంక ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్ల కు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు, మాజీ ఎంపిటిసి ధర్ముల రాజ సంపత్, గురు స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి సీపీఎం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో చలో హైదరాబాద్కు తరలిన జిల్లా ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వీర్నపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆశా వర్కర్లు పోలీసుల అరెస్టులను ఖండిస్తూ నేడు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతన తెలంగాణ తల్లి ఆవిష్కరణ చేసిన రోజే కోఠిలో ధర్నా చేస్తున్న ఆశ వర్కర్స్‌గా పని చేస్తున్న తల్లులపై దాడి చేయడన్ని ఖండిస్తున్నాము అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ప్రెస్ క్లబ్ కు ఇవ్వండి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో గత 15 ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని ప్రెస్ క్లబ్‌కు ఇవ్వాలని ఎల్లారెడ్డిపేట విలేఖరులు ఎంపిడిఓ సత్తయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో సూర్య దినపత్రిక విలేఖరి సయ్యద్ షరీఫ్, దిశ పత్రిక విలేకరి ఒగ్గు బాలరాజు యాదవ్, సూర్య దిశ పత్రిక కులేరి కిషోర్ కుమార్, ప్రజాపక్షం జాతీయ దినపత్రిక విలేకరి జగదీశ్వర్,జ్యోతి దినపత్రిక రవికాంత్ గౌడ్, న్యూస్ తెలంగాణ విలేఖరి నెత్తట్ల సురేష్, శాతవాహన ఎక్స్‌ప్రెస్ మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదల కనీస అవసరాలను నెరవేర్చాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద మధ్యతరగతి ప్రజల కనీస అవసరాలు అయినా విద్య,వైద్యం,ఉపాధి, భూమి,ఇల్లు అవసరాలను తీర్చాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం అందించాలని, ప్రజల అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని మరోవైపు 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీక్షలో జిల్లా కన్వీనర్ ఎడపెల్లి బాబు, జిల్లా కమిటీ సభ్యులు,ఉల్లెందుల అరుణ్, కేసుగాని పరమేశ్వరి,భీమ్ కీర్తన, భీమ్ ప్రకాష్, కొమ్ము విక్రమ్,కవ్వంపెల్లి గోవర్ధన్,కుర్మ సురేష్, కుడుకల మధు,బడే అమర్,తాళ్లపల్లి మహేష్, కుర్మ సంజీవ్,కుంటాల ప్రవీణ్, కుంటాల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథని డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్ బి. రాజు

**సూర్య మంథని**



మంథని ఆర్టిసి బస్సు డిపోను కరీంనగర్ నూతన రీజనల్ మేనేజర్గా వచ్చిన బి. రాజు మంగళవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా మంథని డిపోకు విచ్చేసిన ఆర్ ఎం కు, మంథని డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఉద్యోగులను ఉద్దేశించి నూతన అర్ ఎం పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం వలన ఆర్టీసీకి మంచి ఆదాయం వస్తుందని, కావున ఇదేవిధంగా ఉద్యోగస్తులందరూ కష్టపడి మహిళలను ఆదరణతో ఆహ్వానించి డిపోను లాభాల బాటకు తీసుకొచ్చి ఈయొక్క డిపో బస్సుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఎల్ హెచ్. శ్రీనివాస్, డిసి కళావతి, శారద, సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించండి

## - నూతన సాయుధ దళ కానిస్టేబుల్లకు దిశానిర్దేశం
## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**



ఉన్నత చదువులు చదివి పోలీస్ ఉద్యోగ ప్రయత్నంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని పోలీసు శాఖలో ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మంగళవారం నూతన సాయుధ దళ (ఏఆర్) కానిస్టేబుల్ల తో ఇక్కడి కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సీపీ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి, ఇష్టంతో ఎంచుకున్న చేస్తున్న ఉద్యోగం లో విధులను గర్వంగా నిర్వహించాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ఉన్నతాధికారులు అప్పగించిన విధులను, బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి మంచి పేరు సంపాదించుకోవాలని చెప్పారు. ఆర్మ్డ్ ఫోర్స్ సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వహించడం జరుగుతుంది ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయానుకూలంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, గార్డ్ డ్యూటీ విధులు, విఐపి లకు పిఎస్ఓ లుగా విధులు, బిడి టీమ్స్, బాంబ్ స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీ లు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీ లు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, ప్రజలతో ఈ విధంగా మర్యాదగా మాట్లాడాలి అనే అంశాలపై సుదీర్ఘంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని, పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విధుల పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా పనిచేసి పోలీస్ వ్యవస్థకు, రామగుండం కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ పాల్గొన్నారు.

# గ్రంథాలయాల బలుపేతానికి కృషి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
## - నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణి చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ స్టడీ మెటీరియల్ ను ఉచిత పంపిణీ చేస్తున్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో 600 మందికి యువతీ యువకులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తన రెండు నెలల పర్యటనలో అలా గ్రంథాలయాలకు వెళ్లడం జరిగిందని చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఇబ్బందులు పడుతున్నారని కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన సొంత నిధులతో చాలాచోట్ల భోజన ఏర్పాట్లతో పాటు, చేర్ ప్యాడ్స్,వాటర్ కూలర్స్,సింటెక్ ట్యాంకులు, కొన్నిచోట్ల అదనపు తరగతి గదులకు రేకులు వేయించానని గుర్తు చేశారు.నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడతాననిప్రతి ఒక్క పట్టభద్రుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని రానున్న రోజుల్లో అన్ని లైబ్రరీలో ప్రభుత్వం తరఫున ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర మధుసూదన్ రెడ్డి, చందు, సత్యం పాల్గొన్నారు.



## ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



పండుగ సాయన్న 134వ వర్ధంతి వేడుకల సందర్భంగా మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దమ్మ ఆలయ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా మెపా అధ్య క్షులు బొజ్జ నర్సయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంక నర్సయ్య, ముదిరాజ్ సంఘ సభ్యులు కొంక మల్లేశం, బొజ్జ గంగాధర్, కోలకాని మారుతి, వెంకటేష్, పోశయ్య, సత్యం, ఆకుల రవి, మనోహర్, నర్సయ్య, మల్లయ్య, వెంకట నర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ వోసి చెక్ అందజేత

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన నర్రా బాలు రెడ్డి ఈమధ్య ప్రమాదానికి గురైయ్యాడు. దీంతో గ్రామ నాయకులు రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల అంజిరెడ్డి మండల అధ్యక్షుడు హమిద్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆది శ్రీనివాస్ స్పందించి ఎల్ఓసి చెక్ మంజూరి చేశారు. రూ. 1లక్ష 10వేలు ఎల్ వోసి చెక్ అందించారు. బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జాన అరవింద్, కేశవేన వెంకటేష్లు తమ స్వంత ట్రాక్టర్లతో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను మంగళవారం తరలించారు. కాగా పెట్రోలింగ్ కు వెళ్ళిన ఎస్ఐ తోట తిరుపతికి మండలంలోని వల్భాపూర్ గ్రామం వద్ద ఇసుక ట్రాక్టర్లు ఎదురు కావడంతో ట్రాక్టర్ల యజమానులను విచారించగా నిజమేనని తేలడంతో ట్రాక్టర్లను స్టేషన్కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన ను సన్మానించిన సంఘం సభ్యులు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతిని రుద్రంగి మున్నూరుకాపు చైతన్య యూత్ సంఘం సభ్యులు మంగళవారం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు చైతన్య యూత్ సంఘం సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## నేడు దివ్య మహా పడి పూజ

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ పాదుకపీఠం నందు సదా భగవత్ సేవలో కిషన్ ప్రసాద్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వేద వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రథమ వార్షిక దివ్య మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించబడునని శ్రీపాదుకా పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ దండం రాజు ఫణింధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్యత్వమున శత ఘటాభిషేకం, మాల మంత్ర హెూమంలు జరపబడునని, కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

## మండల కేంద్రంలో సిఎం కప్ స్థాయి క్రీడలు ప్రారంభం

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలో జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల అధికారులు ప్రారంభించారు. ఈ క్రీడలను మూడు రోజుల పాటు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అంతకు ముందు మండల అధికారులకు క్రీడాకారులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎస్సై నవీన్ కుమార్, ఎం ఈ వో శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ధరం దీప్, పులికాంత శశిధర్, ఏడుకొండలు, రవీందర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం

**సూర్య-కథలాపూర్**



నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను మంగళవారం మండల కేంద్రంలోని మండల సమైక్య సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎ ఎం సి చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష,పులి హరి ప్రసాద్‌లను డి పి ఎం ఎల్ హెచ్ మల్లేశం, డిపిఎం ఐ బి విజయ భారతి, ఎ పి ఎం నరహరిలు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా సిసి లు తెడ్డు అంజయ్య, విజయ నిర్మల,రాజేందర్, అశోక్, వివిధ గ్రామాల వివో అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి 50వ జన్మదిన వేడుకలు మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ పాల్గొని శాతరాజ్ యాదగిరిని శాలువాతో ఘనంగా సత్కరించి కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాతరాజు యాదగిరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, దండు రాములు,రమేష్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను అలాగే 149 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గడి కొప్పుల రమేష్, మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్‌లు ముత్యాల రామలింగారెడ్డి, తొట్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, ముత్యాల నర్సింహారెడ్డి, కటికం వినయ్, తాళ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రజలు విసిగిపోయారు

## - 6అబద్దాలు 66మోసాలపై బిజెపి భారీ బైక్ ర్యాలీ
## - తెలంగాణాలో బిజెపిదే అధికారం
## - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన లోకసభ, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి దక్కిన ప్రజాదరణే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6అబద్దాలు, 66మోసాలు పేరుపై బీజేపీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీ అనంతరం జెండాచౌరస్తా వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు బిజెపి ఉద్యమిస్తోందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్ షేర్ చాలా తక్కువ వచ్చిందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని అని స్పష్టం చేశారు. కేంద్రంలో విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీనే గెలిపించారని ప్రదీప్ తెలిపారు. 70ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత అనే పదం వింటూ వచ్చాం, కానీ మోదీ పాలనలో ఇంతవరకు ఆ మాట



రాలేదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ఓట్లశాతం భారీగా పెరిగిందన్న ప్రదీప్ 13రాష్ట్రాల్లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఏ అధికారంలో ఉందని, దేశవ్యాప్తంగా మొత్తం 19రాష్ట్రాల్లో బీజేపీదే అధికారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి అని, ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని ఘాటుగా విమర్శలు చేశారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్లో హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ప్రదీప్ అన్నారు. ఇక తెలంగాణలోనూ రూ.12 వేలు ప్రతి ఆటోడ్రైవరుకు ఇస్తామని మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పే మాయలోళ్లని ప్రదీప్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కూడా మాయ మాటలు చెప్పేవాడేనని తెలిపారు. తెలంగాణలో విద్యాభరోసా కార్డు హామీ ఇచ్చారని, ఆ భరోసా ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిరుద్యోగులకు భృతి దొరకలేదన్నారు. రైతులకు రూ.15 వేలు ఏమైందని ప్రశ్నించారు. కౌలు రైతులకు రూ.12 వేలు అందిందా? అని సభలో ప్రదీప్ ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ప్రతినెలా ఇస్తామని అన్నారని ఎవ్వరికైనా లభించిందా? అని ప్రశ్నించారు. షాదీ ముబారక్ ఒక తులం బంగారం, ఒక లక్ష రూపాయల నగదు ఎక్కడని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని విమర్శించిన ప్రదీప్ అప్పులు చేస్తూ మనుగడ సాగించే ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేవని పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలో మూడో బలమైన ఆర్థిక దిశగా వెళుతున్నామన్నారు. తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత ప్రాధాన్యతనిచ్చారన్నారని ప్రదీప్ స్పష్టం చేశారు. కలెక్టరేటు నుండి ప్రారంభమైన ర్యాలీ పెద్దపల్లి కేంద్రంలోని ప్రధాన దారుల వెంబడి కొనసాగింది. ఈ సమావేశంలో గోమాస శ్రీనివాస్,గొట్టిముక్కల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు,కాసిపేట శివాజీ, లావణ్య, ఊట్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడా రాజేశ్వర్ రావు, బిజెపి అన్ని మండలాల అధ్యక్షులు, ఇంచార్జ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఆపాలి

- ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

**సూర్య కోనరావుపేట**



అక్రమ అరెస్టులను ఆపి, ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల ఆశా కార్యకర్తలను కోనరావుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఆశా కార్యకర్తలు అనేక సందర్భాలలో ప్రభుత్వాలకు ఎన్నోసార్లు తమ సమస్యలను పరిష్కరించాలని మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆశా కార్యకర్తలకు పని భారాన్ని తగ్గించి, ఫిక్స్ వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలను అవలంబిస్తూ అక్రమ అరెస్టులు కొనసాగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రథమ కమిటీ ఎన్నిక

**సూర్య-గోదావరిఖని**



వ్యక్తి వికాసం, సమాజ సౌభాగ్యం, దేశ హితం ప్రధాన లక్ష్యంగా విజయ దశమినాడు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులతో పురుడు పోసుకున్న రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రథమ కార్యవర్గాన్ని ఆ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఆర్.కె గార్డెన్స్ లో జరిగిన రామగుండం రిక్రియేషన్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం అనంతరం ప్రథమ కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారులుగా చింతల రాజిరెడ్డి, తూముల రాజేశ్వర్ రావు వ్యవహరించారు. అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు, ఉపాధ్యక్షులుగా పుప్పాల విక్రమ సింహరావు, ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా చెరుకు బుచ్చిరెడ్డి, కోశాధికారిగా తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రముఖ పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా చందుపట్ల తిరుపతిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రథమ కార్యవర్గానికి ఎన్నికైన అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు మాట్లాడుతూ వ్యక్తి వికాసము, సమాజ సౌభాగ్యం, దేశ హితం కాంక్షిస్తూ తమ క్లబ్ కార్యకలాపాలు ఉంటాయని, తాము చేపట్టబోయే కార్యక్రమాలు భిన్నంగా ఉంటాయని తెలిపారు.

# విద్యార్థులు కష్టపడితే ఉత్తమ ఫలితాలు

- ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి

**సూర్య, వీణవంక**



విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి సూచించారు.వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కే. రాజు రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వీణవంక ఎస్ ఐ తోట తిరుపతి, ట్రైనీ ఎస్ఐలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఐఈ మాట్లాడుతూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఆదేశానుసారంగా రాష్ట్రంలోని ప్రతి జూనియర్ కళాశాలలో పేరెంట్స్, అధ్యాపకుల సమావేశాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు వారి పురోగతి గురించి యాక్షన్ ప్లాన్స్ తయారు చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థి ఈ మూడు మాసాలు కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను సైతం కళాశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కళాశాలకు విద్యార్థులను పంపించాలని సూచించారు. విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. వీణవంక ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులను అర్థం కాని విషయాలను అడిగి తెలుసుకోవాలని, మాదకద్రవ్యాలకి, గంజాయికి దూరంగా ఉండాలని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, చెడు అలవాట్లకు బానిసైనచో జీవితం దుర్భరం అవుతుందని, తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, కళాశాలకు ప్రతిరోజు సకాలంలో హాజరుకావాలని, కళాశాలలో బోధించే పాఠాలను చదవాలని, ఉన్నతమైన టువంటి మార్గాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, సిహెచ్ భాస్కర్, కత్తెరసాల రవీందర్, శైలజ, స్వప్న, శోభన్ బాబు, జైపాల్ రెడ్డి, కల్పన, సుమలత, కరుణ, విద్యా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కళాశాల అధ్యాపకేతర సిబ్బంది జమీల్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య రుద్రంగి**



మండల స్థాయి సీఎం కప్-24 క్రీడా పోటీలను రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎంపీడీఓ నటరాజ్, ఎంఈఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని, క్రీడా సంస్కృతిని పెంచుతుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఎంపీఓ సుధాకర్, కార్యదర్శి రాందాస్ నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, తర్రె మనోహర్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, దాసరి గంగారాజం, గండి నారాయణ, లింగం, శ్రీనివాస్, పరంధాంలతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో పంచామృతాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ప్రజలు ఆరాధిస్తున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సిరిసిల్లలో భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ తల్లికి పంచామృకాలతో అభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సగౌరవంగా ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఇట్టి కార్యక్రమం లో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి,జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ తల్లికి పంచామృత అభిషేక నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాన్ని ప్రారంభించిన కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని రగిలించేల తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్న క్రమంలో కొలు కళాకారుల మేధావుల సమక్షంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని ఊరూరా ప్రతిష్ఠించుకొని ఉద్యమాన్ని ఎగిసిపడేలా చేసుకున్నామని అన్నారు.ఉద్యమ స్ఫూర్తిని, కెసిఆర్ కృషిని ఆనవాళ్లను తొలగించేందుకు నేటి సర్కార్ కుట్ర చేస్తుందని అన్నారు.నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షన్ని అడియాశలు చేస్తూ కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాల వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పంబాల పూజారులు డోలు వాయిద్యాలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఆలయానికి చేరుకుని బోనాలు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు దూలం సతీష్, ఉపాధ్యక్షుడు వెలిచాల ఆంజనేయులు, గౌడ సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గూడ్స్ ఆటో యూనియన్ ఎన్నికలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గూడ్స్ ఆటో యూనియన్ ఎన్నికల లో అధ్యక్షుడు రెడ్డి పర్శరాములు, ఉపాధ్యక్షుడు కందికట్ల సాయి, ప్రధాన కార్యదర్శి రంగు బాల రాజు, క్యాషియర్ బొద్దుల గణేష్,సహాయ కార్యదర్శి గౌరవేని రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి సభ్యులు శుభాకాంక్షలు తెలి యజేశారు.

# చెన్నమనేని రమేష్ బాబుపై దేశద్రోహం కేసు పెట్టాలి

## - కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్

**సూర్య వేములవాడ**

జర్మనీ పౌరసత్వం కలిగి ఉండి భారత చట్టాలను, వేములవాడ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబుపై దేశద్రోహం కేసు పెట్టాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు అఫిడవిట్ లు సమర్పించి ఎన్నికల్లో పోటీ చేసిన రమేష్ బాబుపై భారత ఎన్నికల కమిషన్ అనర్హత ప్రకటించాలని, గత 14 ఏళ్లుగా అటు చట్టాలను ఇటు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రమేష్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో రమేష్ బాబు తప్పుడు విధానాలపై ఎన్నో పోరాటాలు చేసిన నన్ను కుట్రపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేశాడని గుర్తు చేశారు. తనపై నమోదు చేసిన కేసులపై అప్పుడే జాతీయ మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.కరోనా కష్ట కాలంలో నియోజకవర్గ ప్రజలను గాల్లో దీపం లాగా వదిలేసి వెళితే ఆనాడు ఆది శ్రీనివాస్తో పాటు నాలాంటి కొంతమంది సామాజిక సేవకులందరూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి సేవలందించామని పేర్కొన్నారు.అదే సమయంలో జర్మనీలో ఉన్న రమేష్ బాబు వేములవాడకు రావాలని రాజన్న ఆలయం ముందు భిక్షాటన కార్యక్రమం చేసి నిరసన తెలిపిన సందర్భం ఈనాటికీ గుర్తుందన్నారు. ఆనాడు కరోనా సమయంలో తాము ఒకపక్క బిక్షటన కార్యక్రమం చేస్తుంటే, పక్కనే మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని, ఇలా రమేష్ బాబు చేసిన తప్పుడు పనులపై తాము చేసిన పోరాటం ఈనాడు ఫలించిందన్నారు. 2009లోనే తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి కేవలం వెయ్యి ఓట్లతో గెలిచిన రమేష్ బాబు స్థానంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా అయ్యి ఉండేవాడని, అప్పుడు ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే అయితే నేడు మంత్రి అయి ఉండేవాడని తెలిపారు. దీంతో ఈ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్లేదని, ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ అయి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ క్రమంలోనే రాజన్న ఆలయాన్ని 127 కోట్లతో అభివృద్ధి పరిచేందుకు శ్రీకారం చుట్టారని హర్షించారు. భారత రాజ్యాంగాన్ని ధిక్కరించి ప్రజలను మోసం చేసి, ఎమ్మెల్యేగా కొనసాగిన కాలానికి సంబంధించి ఆయన పొందిన జీతం, అనుభవించిన సౌకర్యాలకు సంబంధించి ఖర్చులను వడ్డీతో సహా వసూలు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో రమేష్ బాబు పోటీ చేయకుండా భారత ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఎరవెల్లి నాగరాజు, డిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ ఇరుకుల అశ్విన్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కన్వీనర్లు బుర్ర వివేక్, జెట్టి శేఖర్, శశి, మహేష్, కె. నరేష్, ఈ విశాల్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**- ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై ఆందోళన**

**సూర్య జూలపల్లి**



న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యా శాఖకు చెందిన సమగ్ర శిక్ష సిబ్బంది మంగళవారం సమ్మెబాట పట్టారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలో పనిచేస్తున్న సిబ్బంది మండల కేంద్రంలో ఎంఈఓ సరస్వతికి సమ్మె నోటీసులు అందజేశారు. మంగళవారం నుండి విధులకు హాజరుకామని తేల్చి చెప్పారు. ఉద్యోగులు ఇచ్చిన నిర్ణీత గడువు వరకు ప్రభుత్వం చర్యలకు ఆహ్వానించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తే సమ్మె ఆలోచన విరమించుకుంటామని పేర్కొన్నారు.మండలంలో పనిచేస్తున్న కంప్యూటర్ సహాయకులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవలు అందించే భవిత కేంద్రాల్లో ఉపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్‌లు, పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీలు, సహాయకులు, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ఏఎన్ఎంలు, పీఈటీలు, అకౌంటెంట్లు, కంప్యూటర్ సహాయకులు, వంట పనిచేసేవారు,వాచ్‌మెన్‌లు,స్వీపర్లు,స్కావెంజర్లు పనిచేస్తున్నారు. ఒక్కో సీఆర్పీ తమ పరిధిలోని పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి అందిస్తూ డీఈవో, ఎంఈఓలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారు.బోధనేతర బిల్లు,భోజన బిల్లులు తయారు చేయడం, వీరంత కూడా సమ్మెలో పాల్గొంటే విద్యాశాఖ ప్రగతిపై ప్రభావం పడనుందని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**- ఉద్యోగుల డిమాండ్లు**

- ఉద్యోగులందని రెగ్యులరైజ్ చేయాలి. అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలి.
- ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
- ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలి.
- పీటీఐలకు 12 నెలల వేతనం చెల్లించాలి.
- ఎస్ఎస్ఏ ఉద్యోగులందరికి రీ-ఎంగేజ్ విధానాన్ని తొలగించాలి.
- పదవీ విరమణ చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.

సమ్మెలో సమగ్ర శిక్షఉద్యోగులుసతీష్,తిరుమల,ప్రియాంక, మధు, అనిల్, వెంకటస్వామి,బాలయ్య, కేజీబీవీ ఉద్యోగులు నవ్య,లక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- ఆశ వర్కర్స్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత**

**సూర్య ఇల్లంతకుంట**



అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షు రాలు సొల్లు శాంత పేర్కొంది. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలను నెరవేర్చడం లేదని చలో హైదరాబాద్ తలపెట్టిన కార్యక్రమాలకు తరలకుండా, ముందస్తుగా అడ్డుకోవడం సరికాదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి సమస్యలను పరిష్కరించాలని,లేని యెడల ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అనంతరం ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ కొనసాగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ?18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశావర్కర్లు చేస్తున్న సేవలను గుర్తించి ఎన్నికల సందర్భంగా వారికి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే విధంగా వెంటనే సంబంధిత శాఖ మంత్రులు, అధికారులతో మాట్లాడి ఆశా వర్కర్ల సమస్యలు, డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మంద అనిల్, ఆశావర్కర్ల యూనియన్ మండల ఉపాధ్యక్షులు కట్కూరి కస్తూరి, నాయకురాలు గొర్రె లక్ష్మి, పద్మ, మల్లమారి రేణుక, మమత, రేణుక,భారతి, లావణ్య సీఐటీయూ నాయకులు అబ్బసాని రవి, ఆశావర్కర్లు అన్నారు.

## కార్మికులకు శ్రమకుతగ్గ వేతనం చెల్లించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల జీతాన్ని చెల్లిస్తానని అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న అమలు చేయడం లేదనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని,కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, గత 23 సంవత్సరాల నుండి శ్రమ దోపిడీ గురవుతున్నారని అన్నారు.లక్షల కొద్ది అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అయినా ప్రభుత్వాం సమస్యలను పరిష్కారం చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు చెప్పినటువంటి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటు వేణు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్,బిరెడ్డి లక్ష్మీ నరసవ్వ, రాజవ్వ, సరోజన, విజయ, రేణుక, రాజేశ్వరి, రోజా, సునీత, మల్లవ్వ, ఎల్లవ్వ, సుజాత, జుబేదా, జయిత్తు అనిత, లక్ష్మి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న అభివృద్ధితో ప్రజలకు ఇబ్బందులు

**సూర్య వేములవాడ**





వేములవాడ పట్టణ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పనులను పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమై, అనివార్య కారణాల వల్ల మధ్యలో ఆగిపోయాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం క్రీడాకారుల కొరకు వేములవాడ ఆర్టిసి బస్ డిపోకు ఎదురుగా స్టేడియం నిర్మాణం కొరకు పనులను ప్రారంభించడం జరిగిందని, రాజన్న దైవ దర్శనం కొరకు విచ్చేయు భక్తులను, పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని మూలవాగులో రెండవ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టడం జరిగిందని, ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ఆర్టిసి బస్ డిపో ప్రక్కన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో చేపట్టిన నిర్మాణం పనులు పూర్తి కాలేక, అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. దీంతో ప్రభుత్వం ద్వారా వెచ్చించిన ప్రజా ధనం నిరుపయోగంగా మారిందని అన్నారు. వెంటనే పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యేను కోరారు. జగిత్యాల బస్టాండ్ వైపున ఉన్న రాజన్న ఆలయ చెరువు కట్టకు సిమెంట్ ఇటుకలతో గోడను నిర్మించారని, నిర్మించిన గోడకు ఆనుకొని మురికి కాలువ నిర్మించక పోవడంతో వర్షం నీరు, మురికి నీరు రోడ్డుపైనే నిల్వ ఉంటుందని, దాంతో తార్ రోడ్డు చెడిపోవడమే కాకుండా పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే మురికి కాలువ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి, నిర్మాణం పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేయాలని విన్నవించారు.





## ఎస్.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అవగాహన ఒప్పందం

**సూర్య కొత్తపల్లి**



కళాశాల విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు మరియు కళాశాల అధ్యాపకులకు రీసెర్చ్ వర్క్ షాప్, శిక్షణను కల్పించాలనే ఉద్దేశంతో MoU (అవగాహన ఒప్పందం) కుదుర్చుకున్నట్లు ఎస్.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు.మంగళ వారం హైదరాబాదులోని శామీర్ పేట లోని ఐ.పి.ఈ క్యాంపస్ ఆవరణలో కళాశాల అధ్యాపకులు, ఎంట్ర ప్రెన్యూర్షిప్ సెల్ క న్వీనర్ డాక్టర్ బూర్ల నరేష్, డాక్టర్ కె. అర్జున్, ఐ.పి.ఈ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తి, ప్రొఫెసర్ వై.రామకృష్ణ బృందం సమక్షంలో ఎస్.ఆర్.ఆర్ విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాలు, ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీకాంత్, లక్ష్మి కుమారి, ప్రొఫెసర్ వై.రామ కృష్ణ, డా. కె. వి. రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**- మండల విద్యాధికారి సురేందర్ కుమార్**

**- స్పోర్ట్స్ యూనిఫామ్ టీ షర్ట్స్ పంపిణీ**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అన్నారు. మండలం లోని అప్పన్నపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కాంగ్రెస్ నాయకులు సందనవేని రాజేందర్ దాత సహకారంతో విద్యార్థుల కు స్పోర్ట్స్ యూనిఫామ్ టీ షర్ట్స్ లు మండల విద్యాధికారి సురేందర్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. మండల విద్యాధికారి సురేందర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఎవరు ఏ స్థానంలో ఉన్న జ్ఞానాన్ని వినియోగించుకుంటే ముందుకు వెళ్ళవచ్చని అన్నారు. ఉపాధ్యాయుల సేవలు వినియోగించి కొని గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల బాగుకోసం ఆలోచిస్తున్న హెడ్మాస్టర్‌ను అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చదువు సమాజంలో గొప్పగా ఉంచేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

# ప్రభుత్వ లక్ష్య సాధనలో బ్యాంకర్లుబాధ్యతగా సహకరించాలి

### - అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తమ వంతు బాధ్యతగా సహకరించాలని అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి అన్నారు. సెప్టెంబర్ త్రైమాసిక సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు సెప్టెంబర్ 30 నాటికి సంబంధించిన పలు అంశాలపై అడిషనల్ కలెక్టర్ మంగళవారం బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో డిసిస, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు, అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. సైబర్ మోసాల గురించి, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సులు ప్రతీ బ్యాంకు శాఖలు తమ సేవ సంబంధిత గ్రామాల్లో విరివిగా నిర్వహించి వారిని చైతన్యవంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలో సెప్టెంబర్ త్రైమాసికంలో వ్యవసాయ రుణాలు 2002 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. వీధి వ్యాపారులకు సంబంధించి మూడవ విడతలో 1652 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. సూక్ష్మ చిన్న, మధ్యతరహా రుణాల కింద 326 కోట్లు మంజూరు చేశా మన్నారు. %ూవీఖీవీజు% కింద ఇప్పటికే 337 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 473 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు 40 కోట్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాం కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రిజినల్ హెడ్ ప్రవీణ్ గోపాలన్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్. డి. ఓ. సాయితేజ రెడ్డి, డిఏఓ రాంచందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

**సూర్య జగిత్యాల**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేట జిల్లాలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ ప్రభుత్వాలు మారిన ప్రభుత్వాల తీరు మారలేదన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు తీరలేదు అని విమర్శించారు. వ్యవస్థ పరివర్తనం ఎజెండాతో 43వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇన్చార్జిలు నిఖిల్, పునీత్, సిద్దార్థ, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయ పోరాటంలో గెలిచిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అభినందనలు

### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ చేసిన సుదీర్ఘ న్యాయపోరాటంలో వేములవాడ మాజీ శాసనసభ్యుడు చెన్నమ నేనీ రమేష్ బాబు భారత దేశ పౌరుడు కాదు అని ఉన్నత న్యాయం స్థానం తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనే రమేష్ బాబు భారత దేశ పౌరసత్వం లేనప్పటికీని ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందాడని దీనిపై ప్రస్తుత వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 15ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం చేసి విజయం సాధించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. చెన్నమనేని రమేష్ బాబు తెలంగాణ ప్రభుత్వం నుండి పొందిన జీతభత్యాలతో పాటు అలవెన్సుల రూపంలో పొందిన డబ్బులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయాలని జువ్వాడి కృష్ణారావు అన్నారు. భారతదేశ పౌరసత్వం కూడా లేనటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయించినటువంటి టిఆర్ఎస్ పార్టీ పై తగు చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు.

## టాస్కా ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

**సూర్య జగిత్యాల**



బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే తెలం గాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 9వ ఆవిర్భావ దినోత్సవం ను విజయ వంతం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ దినోత్సవంలో రాష్ట్ర మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ కోదండ రాం,ఏ.డి జి.పి .మహేష్ మురళీధర్ భగవత్ ,సంక్షేమ శాఖ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొంటారని,రాష్ట్ర టాస్కా అధ్యక్షుడు పి.నర్సింహారావు అధ్యక్షత వహిస్తారని, విజయవంతం చేయాలని హరి ఆశోక్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ, సూర్యనారాయణ రాజు,దిండిగాల విఠల్, కిషన్ రావు,మంజరి, జలజ, పద్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నిరసన.

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటులో మార్పును నిరసిస్తూ మంగళవారం సారంగాపూర్ మండల మలిదశ ఉద్యమకారులు సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటులో మార్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండబెట్ల ప్రసాద్ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరి మల్లేష్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓడ్నాల జగన్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రభాకర్, సాతర్ల మహేష్ మేకల జలంధర్, రాజు, అజ్మీర శ్రీనివాస్ దిటి రాజు ,మర్రి గంగన్న తదితరులు పాల్గొన్నారు. కాగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేరువేరుగా నిరసన కార్యక్రమాలు తెలపడం గమనార్హం.

## జర్నలిస్ట్ పంపర్ శంకర్ కు డాక్టరేట్ రావడంపై హర్షం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన పాత్రికేయుడు పంపరి శంకర్ కు డాక్టరేట్ రావడంపై చిన్ననాటి మిత్రుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫిర్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర మాజీ కన్వీనర్ మైలారం రాము, షాదుల్లా, సత్తన్న, శ్రీనివాస్, పుత్తూరు శ్రీనివాస్, అన్వర్, హెూలీ ముహమ్మద్, కోయినేని బాలయ్య, వకీల్ పాల్గొన్నారు.

## గర్ల్స్ హై స్కూల్ భవనం ప్రారంభం ఇంకెప్పుడూ

**సూర్య జగిత్యాల**




జగిత్యాలలోని గర్ల్స్ హై స్కూల్ భవనం ప్రారంభం ఇంకెప్పుడూ అని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల సర్వేలో భాగంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం పలు పాఠశాలలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కు సంబంధించి బిల్డింగు కూడా సరిగా లేదు. 2 సంవత్సరాల క్రితం బిల్డింగు కూల్చిన ఇంకా నిర్మాణం కూడా నోచుకోవడం లేదన్నారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు నామమాత్రంగా వచ్చి అధికారులు చూసి వెళ్తున్నారే తప్ప పనులు ఇంకెప్పుడూ ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. తక్షణమే పనులు ప్రారంభించాలని విద్యా ర్థుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రణయ్, ఆశ్వక్, రాజేష్, నరేష్, ఫర్హాన్, అర వింద్, అరుణ్, సాగర్ పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి విజయానికి తొలిమెట్టు

### - మండల అభివృద్ధి అధికారి చిరంజీవి

**సూర్య,రాయికల్**



ప్రతి మనిషిలో క్రీడా స్ఫూర్తి ఉంటే వారి విజయానికి అది తొలి మెట్టు అవుతుందని మండల అభివృద్ధి అధికారి బి చిరంజీవి అన్నారు. రాయికల్ మండలం లోని భూపతిపూర్ గ్రామంలో మంగళవారం నుండి ఈ నెల 12 వరకు జరిగే చీఫ్ మినిస్టర్ కప్ 2024 క్రీడా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడు విభాగాల్లో అథ్లెటిక్స్,ఫుట్బాల్ వాలీబాల్,కబడ్డీ, ఖో-ఖో యోగా వంటి విభాగాల్లో క్రీడలు నిర్వహించబడతాయని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిఓ కండ్లె సుష్మా,ఎఈ.పిఆర్ ప్రసాద్,పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, గ్రామ మాజీ ప్రజా పతినిధులు చంద్ర శేఖర్,గుర్రం మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణి, నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు రాజ్ గోపాల్,ప్రతాప్,కృష్ణ ప్రసాద్, గ్రామ కార్యదర్శి హరికృష్ణ వివిధ గ్రామాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంకు ఘన సన్మానం

**సూర్య వేములవాడ**



ఇటీవల నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని మంగళవారం వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, 11వ వార్డు ఇంచార్జ్ పీర్ మహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ డైరెక్టర్లు దైత కుమార్, వస్తాది కృష్ణ రాగిరి నాగరాజు, సాబీర్, చెరుకు శంకర్, సల్మాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోయినేని శ్రీనివాస్, తోట రాజు, వలి, కోయినేని బాలయ్య, పోతుగంటి వెంకన్న తదితరులు ఉన్నారు.



## విగ్రహాలు మారిస్తే చరిత్ర మారదు

**సూర్య పెగడపల్లి**

చరిత్ర నిర్మాణంలో పాల్గొనని వారు విగ్రహాలు మారిస్తే చరిత్ర మారదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపురేఖల మార్చడం పై నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో అన్ని వర్గాలకు అనుకూలంగా తెలంగాణ ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న విగ్రహాన్ని మార్చి నూతనంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా 4 కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను ధిక్కరిస్తూ విగ్రహాన్ని మార్చడం తగదని హితవ్ పలికారు. ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం నేర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు కరుణాకర్ రావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కాశెట్టి సత్తన్న,తిరుపతి నాయక్, రాజశేఖర్ రావు, బోమ్మెన స్వామి, ఉప్పు లాంచ లక్ష్మణ్, బాల్సని శ్రీనివాస్,ఆనందం, సాయిని రవి,భోగ లక్ష్మీనారాయణ,మడిగెల తిరుపతి, నాగుల రాజశేఖర్ గౌడ్, అందె వెంక టేశం, పలుమారు విజయ్ యాదవ్, గడ్డం మల్లారెడ్డి,అశోక్ పాల్గొన్నారు.

## అమ్మాయిని వేధించిన ఆకతాయి

**సూర్య ముస్తాబాద్**



కొండాపూర్ గ్రామానికి చెందిన గుండెల్లి అజయ్ కుమార్, అదే గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించమని,పెండ్లి చేసుకుంటానని వేదించగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ముస్తాబాద్ ఎస్సై తెలిపారు.

# తెలంగాణ తల్లి కి పాలాభిషేకం

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో

**సూర్య చిగురు మామిడి.01**

మండలంలోని గులాబీ దండు తో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు దత్తత గ్రామమైన చిన్న ముల్కనూరు గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్నాయకులు తెలంగాణ అస్తిత్వ చిహ్నాలను, విగ్రహాలను ప్రజాభియిష్టం లేకుండా మారుస్తూ అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ... బిఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిన్న ముల్కనూరు గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిది గా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం జిల్లా నాయకులు కొత్త శ్రీని



వాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ... ఒక చేతిలో బతుకమ్మ, ఒక చేతిలో పంట సిరి, శిరమున కిరీట ధారణ, మోమున చిరునవ్వు, రాజసమొలకే నిలకడ, దైవత్వం ఉట్టిపడే కాంతివంతమైన మోము, కరుణ కురిసే నయనాలు, తెలంగాణ ప్రజల దర్పం కనపర్చే ఠీవి, అన్నీ కలగలిసిన అపరంజి తల్లి విగ్రహం ఇదేనని అన్నారు.ఈ రూపాన్ని ప్రజల హృదయాలనుండి పెరికేసే ప్రయత్నం చేస్తున్న ఈ ప్రభుత్వం చరిత్రలో అత్యంత దరిద్రమైన ప్రభుత్వంగా మిగిలిపోనున్నదని, చేతిలో బతుకమ్మ లేని తెలంగాణ తల్లి ఏకంగా తెలంగాణ చరిత్ర సంస్కృతి నుండి బతుకమ్మను తొలగించడమే. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ మాజీ మెంబెర్ సాంబారి కొమురయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, నాయకులు నాగేల్లి రాజిరెడ్డి,మండల నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి, ఆకవరం మఠం శివప్రసాద్,గీట్ల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, బోయిని రమేష్, నారాయణ,మాజీ సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, ముప్పిడి నర్సింహా రెడ్డి, బోయిని శ్రీనివాస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి,సదానందం, సారంపాగణి,నారాయణ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్నెంపల్లి లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఆద్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం రావుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం కవులు కళాకారులతో సంప్రదించి రాష్ట్ర చిహ్నంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అగౌరవ పరిచేలా విగ్రహాన్ని మార్పు చేసిందని దీనినికీ సీఎం రేవంత్ రెడ్డి నైతిక భాద్యత వహించాలని తెలంగాణ ప్రజలు దీన్ని గ్రహించాలని కోర్టులో కేసు నడుస్తున్నందున తెలంగాణ తల్లి విగ్రహాన్ని పాతదే పెట్టాల్సిందిగా కోరుతు కేటిఆర్ పిలుపు మేరకు మన్నెంపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి



పాలాభిషేకం చేయడం జరిగిందని దీనికి సహకరించిన మన్నెంపల్లి గ్రాఖ పార్టీ నాయకులకు,మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. పొన్నం అనీల్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అడ్డదిడ్డమైన నిర్ణయాలతో సోనియా గాంధీ నమూనాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణకు చికటి దినమని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు బందువెట్టాలని, కేసిఆర్ గుర్తులను చెరిపివేయడం నీవల్లకాదు కదా నీ తాతలతో కూడా సాధ్యం కాదని తిమ్మాపూర్ మండల ప్రజల పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం అనీల్ గౌడ్,బేతి శ్రీనివాస్ రెడ్డి,బుడిగె పర్శరాములు,తోట మదు, పాశం అశోక్ రెడ్డీ,మున్ననూరి గోవింద రావు, పోతురాజు దేవేందర్, గుర్రం జగదీష్, నాంపల్లి శంకరయ్య,రావుల మల్లేష్, రాజయ్య, మాచర్ల నర్సయ్య, రాజేందర్,బీనపెల్లి బాలయ్య, గుర్రాల వెంకటయ్య,%ఎస% మహమ్మద్,కొలిపాక రాజయ్య, నాంపల్లి తిరుపతి,రావుల సంపత్, గుంటి రామచంద్రం, అసోద అంజయ్య,ఖమ్మం ఓదెలు,సుదగోని శ్రావన్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్,కొలిపాక కిరణ్,కొలిపాక శ్యాం, అసోద సాగర్,బోయిని తిరుపతి,కొలిపాక రాములు, కొలిపాక అనీల్, కోలిపాక భూమయ్య,రమేష్, నాంపల్లి వినోద్,వెంకటేష్,సంజయ్, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర బారాస పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు,మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశాల మేరకు,ఎండపల్లి మండల కేంద్రంలో రాజారాంపల్లి లోని పిఎస్ఆర్ సర్కిల్ వద్ద,మండల బారాస పార్టీ అధ్యక్షులు సింహచలం జగన్ ఆద్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహ మార్పులు చేసినందుకు గాను, నిరసనగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సింహ చలం జగన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో అన్ని వర్గాలకు అనుకూలంగా ఆనాడు తెలంగాణ ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న విగ్రహాన్ని మార్చి నూతనంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, తెలంగాణ ప్రజల మనోభావాలను ధిక్కరిస్తూ,మార్పు,మార్పు అంటూ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్నీ మండల పార్టీ నాయకులం అందరం తీవ్రంగా ఖండిస్తున్నామని,అన్నారు, ఈ కార్యక్రమంలో మండల బారాస అధ్యక్షులు సింహాచలం జగన్,నాయకులు గాధం భాస్కర్,చింతల తిరుపతి, పడిదెం వెంకటేష్,రాజ్ కుమార్, పడి దెం నారాయణ, బట్టు రామ స్వామి, జాడి దుష్యంత రాణి, దేవి నరేష్ ,పరందా ములు, గౌరీ చిరంజీవి,సుదర్శన్, కేశవ్ దుర్గం కృష్ణా,గంధం రవి, తదితరులు, పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం బిఎంఎస్ నిరంతర పోరాటం

## - రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




దేశంలోని అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ 70 ఏళ్లుగా నిరంతర కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సం,,లలో సాధించిన విజయాలను, కార్మికుల అభివృద్ధి కోసం బి ఎం ఎస్ చేసిన పోరాటాల కృషిని తెలియ జేసే కరపత్రం ను భారత్ మజ్దూర్ సంఘ్ నేతలు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికు లదే కీలక పాత్ర అన్నారు. బి.ఎం.ఎస్ చేసిన సైద్ధాంతిక పోరాటాల ద్వారానే కార్మికులంతా బి ఎం ఎస్ ను ఆదరించినారన్నారు. కార్మికుల ఆదరణతో 1989 నుండి కేంద్ర ప్రభుత్వాలు బిఎంఎస్ ని దేశంలో నే అతి పెద్ద కార్మిక సంఘం గా గుర్తించిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా బిఎంఎస్ కు ఎంతో గుర్తింపు ఉందన్నారు. బి ఎం ఎస్ ఫౌండర్ దత్తోపంత్ తేన్గడి సంస్థ కోసం ఆయన చేసిన విశేష కృషి, భావితరాల కోసం చూపిన మార్గం తో నేడు బిఎంఎస్ తిరుగులేని శక్తిగాఅవతరించి ఒదన్నారు. ప్రపంచంలో రాజకీయాలకు అతీతంగా నడుస్తున్న ఏకైక కార్మిక సంఘం భారతీయ మజ్దూర్ సంఘ్ అని, ఇది బిఎంఎస్ కు దక్కిన గొప్ప గౌరవం లాంటిదన్నారు. జి-20 సదస్సులో భాగంగా ఎల్-20 కి అద్యక్షత వహిస్తున్నది బి.ఎం.ఎస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, కార్య కర్తలు శంకర్, శివ, కమలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో బైక్ రైడర్

# సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా తెలంగాణా నుండి అర్హత కలిగిన నైపుణ్యం, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్మెంట్ ను సులభతరం చేయడానికి ఒక నిర్దిష్ట ఆదేశంతో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) పని చేస్తోందని జిల్లా ఉపాధికల్పనాధికారి సత్తెమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం దుబాయ్ (యుఎఇ)లో బైక్ రైడర్స్ (డెలివరీబాయ్స్) %డ% సెక్యూరిటీ గార్డ్స్ అధిక డిమాండ్ ఉందన్నారు. ఈ ఉద్యోగాలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయి. సురక్షితమైన చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా నియమాక ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్ కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందని వివరించారు. బైక్ రైడర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కనీసం టెన్త్ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. కనీసం 2. సంవత్సరాల టు వీలర్ ఇండియన్ డ్రైవింగ్ లైసెన్స్, 21-40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. వారి పాస్పోర్ట్ లను తప్పనిసరిగా తీసుకుని ఈ నెల 13 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదురుగా టౌన్ హాల్ లోని శుభమస్తు కన్వెన్షన్ హాల్ కు రావాలని తెలిపారు.

# ఎల్ ఓ సి ని అందజేసిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామానికి చెందిన పంజాల నర్స గౌడ్కి నిమ్స్ ఆస్పత్రిలో మోకాలికి శాస్త్ర చికిత్స అవసరం కాగా ఇట్టి విషయాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నరసింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన నర్సింగ్ రావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో మాట్లాడి రెండు రోజుల వ్యవధిలో 1,50,000 రూపాయల ఎల్ఓసి నీ మంజూరు చేయించినారు. ఇట్టి ఎల్ఓసిని మంగళవారం మెట్పల్లిలోని జువ్వడి భవన్లో నర్సా గౌడ్ కి జువ్వడి నరసింగ రావు అందజేశారు.ఈ సందర్భంగా పేద ప్రజలకు అత్యవసరమైతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని లక్షల రూపాయలైనా మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. అనంతరం నర్సా గౌడ్ కుటుంబ సభ్యులు తక్షణమే ఎల్ఓసిని మంజూరు చేయించిన జువ్వాడి నరసింగ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, బీసీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, పంజాల శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో గీత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఈ రోజు గీత జయంతి వేడుకలు ఆధ్యాత్మికతతో ఉత్సాహంగా నిర్వహించారు. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునునికి భగవద్గీతను ఉపదేశించిన పవిత్ర సందర్భాన్ని ఈ వేడుకలో ఘనంగా స్మరించుకున్నారు. వేడుకలకు ఆద్యంతం ప్రత్యేకతను అందించిన చైర్మన్ చింతపల్లి శ్రీనివాసరావు శ్రీకృష్ణుని విగ్రహానికి పుష్పహారాన్ని అలంకరించి కార్యక్రమానికి ఆరంభం చేశారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతను చాటిచెప్పింది. విద్యార్థులు భగవద్గీతలోని ముఖ్యమైన శ్లోకాలను పవిత్ర భావంతో పారాయణ చేశారు. వారి శుద్ధమైన ఉచ్చారణ మరియు శ్లోకాల అర్థం పట్ల చూపిన గాఢమైన చైతన్యం, విద్యార్థులపై పాఠశాల ఒరవడి, ఆధ్యాత్మిక విలువలు ఎంతగానో ప్రభావం చూపినట్లు తెలుస్తుంది. ఇక మహాభారత గీతపై ప్రదర్శించిన భక్తిరస నృత్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కళాత్మక నృత్యాలు, హావభావాలు అక్కడి అందరికీ మైమరిపించే అనుభూతిని అందించాయి. చైర్మన్ తన సందేశంలో భగవద్గీత ఆలోచనలు ఆధునిక జీవనశైలికి ఎంతో ప్రాసంగికమని, వాటిని విద్యార్థులు తమ జీవితంలో అవలంబించాలని పిలుపునిచ్చారు. సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో నిర్వహించిన ఈ గీత జయంతి వేడుకలు ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించడంతోపాటు, భగవద్గీతలోని శాశ్వత జ్ఞానాన్ని స్మరింపజేసాయి.



# మండల స్థాయి ప్రతిభా పరీక్ష పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణా గణిత ఫోరం-కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్ష పోటీలు కొత్తపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటలో నిర్వహించబడినాయి. ఈ పోటీలలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో విజేతలు: మొదటి బహుమతి ఇ మానస- కొత్తపల్లిబీ ద్వితీయ బహుమతి డి చరణ్ తేజ-చింతకుంటబీ తృతీయ బహుమతి కె మానస- కొత్తపల్లి ఎంపికయ్యారు. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి కె ఎస్పీ ఫణీంద్ర - టిజిఎమ్మెస్ ఎలగందల్బీ ద్వితీయ బహుమతి ఎస్ సాయి అక్షయ్ - టిజిఎమ్మెస్ ఎలగందల్బీ తృతీయ



బహుమతి ఎ హర్షవర్ధన్ - ఎంజెపి కొత్తపల్లి ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి శోభారాణి ధ్రువపత్రాలు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులందరూ 15-12-2024 న జరిగే జిల్లా స్థాయి గణిత పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులు గణితం పట్ల భయంను పోగొట్టుకున్నట్లైతే అది క్రమశిక్షణాయుత జీవితాన్ని అందిస్తుందని, గణితాన్ని ఇష్టంతో నేర్చుకుంటే అది చాలా సులభంగా ఉంటుందని సమావేశంను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి టి శోభారాణి ఉపన్యసించారు. తెలంగాణా గణిత ఫోరం మండలాధ్యక్షుడు శాంతిరాజు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో గణితంలో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే %ఛూా రాజూ=జు% పెంచుకోవచ్చని సూచించారు. తెలంగాణా గణిత ఫోరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీ అడిగొప్పుల సదయ్య మాట్లాడుతూ గణితం విద్యార్థులలో తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించి సమస్యలను సాధించుకొనే శక్తిని ఇస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల నుండి గణితోపాధ్యాయులు శివకుమార్, లక్ష్మారెడ్డి, ప్రతిభారాణి, అనిల్ కుమార్, స్వప్న, కవిత, రాజయ్య పాల్గొన్నారు.

## మానవ వికాసానికి చదువుతో పాటు క్రీడలు ముఖ్యం.

### - మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు

**సూర్య,రాయికల్**



మానవ వికాసానికి చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు అన్నారు .ప్రజాపాలన విజయోత్స వాలలో భాగంగా సీ.ఎం కప్ క్రీడా పోటీలు మునిసిపల్ పరిధిలో మంగళవారం పట్టణము లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఇట్టి క్రీడలను మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యం తో పాటు,మానవ వికాసానికి, పోటీతత్వం అలవర్చు కోవడానికి దోహదపడతాయని, క్రీడాకా రులు తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గంద్ర రమాదేవి,మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ అనురాధ,యం.ఈ.ఓ. శ్రీపతి రాఘవులు,మునిసిపల్ మేనేజర్ బి.వెంకటి, పీ. ఈ.డి.,పీ.ఈ.టీ. లు, ప్రభుత్వ,వివిధ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పుతూ న్యాయం గెలిచింది..చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు జర్మనీ పౌరసత్వంపై దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజయం సాధించాడు. రమేష్ ది జర్మనీ పౌరసత్వమేనని హైకోర్టు తీర్పు ఇవ్వడానికి హర్షిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు .జర్మనీలో ప్రొఫెసర్ గా కొనసాగుతున్న చెన్నమనేని రమేష్ బాబు నాలుగు పర్యాయములు భారతీయ పౌరసత్వంపై వేములవాడ ఎమ్మెల్యేగా కొనసాగగా దీనిని సవాల్ చేస్తూ ఆది శ్రీనివాస్ గత పది సంవత్సరాల క్రితం కోర్టుకు వెళ్ళాడు. కోర్టు చెన్నమనేని రమేష్ బాబుది జర్మనీ పౌరసత్వమేనని తేల్చి చెప్పడంతో నేడు సిరిసిల్లాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక గాంధీ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కుబేరుని మధ్య కుచేరునీ విజయం సాధించిన ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజా విజయమని అభివర్ణించారు. ప్రభుత్వాన్ని,కోర్టును తప్పుదోవ పట్టిస్తూ నాలుగు పర్యాయములు ఎమ్మెల్యేగా గెలిచిన రమేష్ బాబుకు హైకోర్టు చివాట్లు పెట్టి 30 లక్షల జరిమానా విధించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కల్లూరి చందన,మ్యాన ప్రసాద్, బొప్ప దేవయ్య,కత్తెర దేవదాస్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉల్లాసం తో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొదిస్తాయి.

**సూర్య, ఇల్లంతకుంట**

క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తూ,దేహ దారుఢ్యాన్ని పెంపోందిస్తాయని ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవం లో భాగంగా సి ఎం కప్ మండల స్థాయి విద్యార్థుల క్రీడల పోటీలను మంగళవారం గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో మూడు రోజుల పాటు కొనసాగే క్రీడ పోటీలను ప్రారంభించారు. మంగళవారం వాలీబాల్, బుధవారం, కబడ్డీ, గురువారం అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులను, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో పాల్గొంటరన్నారు. ఇటీవల ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్,గ్రామ ప్రత్యేక అధికారి మనోహర్ రావు,ఏఎంసి డైరెక్టర్లు తిరుపతి గౌడ్, మచ్చ రాజేశం యాదవ్, ఇంచార్జి హెచ్ ఎం అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, బద్దం ఎల్లారెడ్డి, సంపత్ రెడ్డి, బాబు, పిఇటి లు సానబాబు,శ్రీనివాస్,తదితరులున్నారు.




## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనానెక్ట్ విద్యార్థులు జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

షూటింగ్బాల్ కు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, వాలీబాల్ క్రీడతో సమానంగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్రెడ్డి అన్నారు. స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్ విద్యార్థులు 43వ జూనియర్స్ బాలబాలికల జాతీయస్థాయి షూటింగ్బల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు అన్ని రకాలుగా వసతులు



కల్పిస్తూ ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్ర స్థాయి షూటింగ్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించబడినటువంటి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి మేకల వర్షిత్ కుమార్, బి. శ్రీవిద్య అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా ఈ నెల 25,26,27 28 వెస్ట్బెంగాల్లో నిర్వహించబోయే జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బల్ టోర్నమెంట్ ఎంపికవడం చాలా గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి షూటింగ్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతలకు పుష్ప గుచ్ఛాలను అందజేసి జాతీయ స్థాయిలోనూ అసమాన ప్రతిభను కొనసాగించి ఘనవిజయాలను సాధించి తెలంగాణ రాష్ట్ర క్రీడా పతకాన్ని రెపరెపలాడించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలియజేశారు.

## కాకినాడ లో గాలిపెల్లి కుమార్కు సేవ భూషణ్ అవార్డు

**సూర్య కరీంనగర్ టౌన్**

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడలో డీ కన్వేషన్ హల్లో జరిగిన సేవ భూషణ్ అవార్డులలో భాగంగా గాలిపెల్లి కుమార్ ,సేవ భూషణ్ అవార్డు నుకాకినాడ జిల్లా జడ్జి భూపతి వసంత్ కుమార్, కాకినాడ టౌన్ డి.ఎస్.పి విష్ణు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోడ్డుపాటి దాస్ ఇతర ప్రముఖులు చేతుల మీదగా సేవ భూషణ్ అవార్డును గాలిపెల్లి కుమార్ అందుకోవడం జరిగింది.. గాలిపెల్లి కుమార్ చేస్తున రక్తదాన సేవా కార్యక్రమాలు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులుకు



దుప్పట్లు చీరలు పంపిణీ, అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమలు నిర్వహించుట, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు, స్కూల్ కిట్స్ పంపిణీ, భారతీయ చట్టాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయుట, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటలు చేయుట పలు ప్రజా సమస్యలు పరిష్కరించుట,కోవిడ్ టైంలో మాస్క్ లు ,సానిటిజర్లు ,వలస కూలిలకు భోజనాలు,అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయట , రక్తదానలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట వంటి అనేక సేవా కార్యక్రమాలు గాను కుమార్ కు పలువురు స్వఛంధ సేవ సంస్థ ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కాకినాడ జిల్లా కమిటీ నాయకులు, మనం ఫౌండేషన్ డా. చక్రవర్తి, గుంతకల్లు బ్లడ్ సర్వీస్ హనుమంతురావు , ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు పెంకె దుర్గా ప్రసాద్ , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

### - సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ.. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. తెలం గాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎడ్ల రమేష్, ట్రెజరర్ రాజేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి, బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కన్నం లక్ష్మణ్, టిఆర్టిఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ బాలయ్య, డిటిఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు సుగుణాకర్ రావు, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండ రాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి మహేష్, బి. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, మీనాక్షి, తిరుమల, శ్రీనివాస్, భరత్, శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల హక్కులు కాలరాస్తున్న యజమాన్యం

## -ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల హక్కులను యాజమాన్యం కాలరాస్తున్నా యని ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ పరిధిలో 8వ కాలనీ బంగ్లాస్ ఏరియా జోన్-1 లో జనరల్ బాడీ సమావేశం, గేట్ మీటింగ్ దుర్గం బాబు అధ్యక్ష తన జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు సుమారు 30 వేల మంది పనిచేస్తున్నారని అన్నారు. వీరికి మన సింగరేణి కంపెనీ కోల్ సెక్టర్ కానీ ఫ్యాక్టరీ సిస్టం కానీ పూర్తిస్థాయిలో అమలు చేయకపో వడం వల్ల ఇక్కడ పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు,సౌకర్యాలు అమలు కాక ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, వీళ్ళు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంలో మన సింగరేణి యాజమాన్యం తెలిసి కూడా నిమ్మకు నీరెత్తని చందంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా ఈ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేసి ఈ కార్మికులకు తగు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుచున్నాము. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు చెందవలసిన హక్కులు,సౌకర్యాలు కోల్ ఇండియ ాలో జనవరి-2013 నుంచి హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు ఆదేశాలు ఇచ్చింది, కానీ సింగరేణి యాజమాన్యం ఇది అమలు చేయడం లేదని ఆరోపించారు. కావున దీనికి అమలుకు ఆదేశాలు ఇవ్వాలి, ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం చూస్తే రామగుండంలోని ఎన్టిపిసి లాంటి పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ సర్వీస్ పే లీవులు, పండుగ మాస్టరు, ఓటి చేస్తే డబుల్ మాస్టరు, క్యాంటీన్ అలవెన్స్, టెస్ట్ అలవెన్స్, ట్రైనింగ్ అలవెన్స్, స్పెషల్ అలవెన్స్ లాంటివి అమలు అవుతున్నాయని, కావున వాటిపైన వెంటనే పరిశీలన చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని కోరారు. ప్రతి కార్మికునికి, వారి కుటుంబానికి ఉచిత వైద్యం, ఇన్ పేషెంట్గా కల్పించాలని,సింగరేణిలో ఒకే రకమైన వేతనాలు అమలు చేయాలని, నర్సరీ కార్మికులకు, సులబ్ కార్మికులను వేరుగా చూడవద్దని, వీరికి అన్ని హక్కులు సౌకర్యాలు చేయాలని, ప్రతి డిపార్ట్మెంట్ లో సీనియార్టీ ప్రకారం డిజిగ్నేషన్ మార్చాలని, చదువు తో నిమిత్తం లేకుండా ప్రతి సెక్షన్ లో వయసు పడి దిగిపోయిన, చనిపోయిన అతని కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రతి కార్మికునికి ప్రతి నెల 7వ తేదీన వేతనాలు చెల్లించాలని, రెండు రోజుల ముందు వేతనపు చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ప్రతి కార్మికునికి సీఎం పిఎఫ్ లెక్కల వివరాలు సంవత్సరానికి ఒకసారి ఇవ్వాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఉచితంగా యూనిఫాం ఇవ్వాలని, బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు ఎస్ఎంఎల్ వేతనాలు అమలు చేయాలని, మైన్స్ ఏరియాలలో కాంట్రాక్టు కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలని, పని ప్రదేశాలలో మహిళలకు ఓపెన్ బాత్రూం నిర్మించాలని ఇవ్వాలని కోరారు. అలాగే వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం 22వ జీవోను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచుతామని హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని చెప్పారు, కానీ ఈ నాటికి మెరుగైన వేతనాలు పెంచలేదు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఐ పవర్ కమిటీ వేతనాలు లేదా 22వ జీవోను గెజిట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి,చలో హైదరాబాద్ కార్మికులను చైతన్యవంతం చేసి, పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఏ.రమేష్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఇరుగురాల గట్టయ్య, డివిజన్ నాయకుడు గుడిసెల రాయమల్లు, రామగిరి మదనమ్మ, కాజీపేట రాజేశ్వరి, దుర్గ గట్టమ్మ, సిహెచ్ భూమేష్, శంకర్, అక్క రజిత, సుభద్ర, రాజయ్య, ఏ రాజబాబు, ప్రవీణ్ , లక్ష్మి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి ఆర్ ఎస్ శ్రేణులు

**సూర్య ధర్మారం**



తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటుకు నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అదేశాలనుసారం మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాచురి శ్రీదర్ కార్యక్రమాన్ని ఉద్యేశించి మాట్లాడుతూ . రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆంక్షలు విరుద్ధంగా ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు , తెలంగాణ ఉద్యమకారులు ,ప్రొఫెసర్ జయశంకర్ , కెసిఆర్ ఈ రాష్ట్ర మేధావులతో అందరితో చర్చించి రూపకల్పన చేసినటువంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపు రేకలు మార్చి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం తో కూడిన కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసి దీనినే తెలంగాణ తల్లి అని అనాలని లేదంటే ప్రజలను జైలుకు పంపిస్తానని తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నాడు . ఇది నియంత పాలనకు నిదర్శనం అని అన్నారు. ఎన్నికల హామీలలో మీరు చెప్పినటువంటి హామీలు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పేదలకు ఇస్తానని మహిళలకు గృహలక్ష్మి కింద ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు, మరియు స్కూటీలు, రైతు భరోసా,పెన్షన్లు డబుల్ చేస్తాం అని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకు ఒడా కాలక్షేపం చేస్తు తెలంగాణ చరిత్రను కించపరిచే విధంగా ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరి స్తుందని తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సింగరేణి కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

## -పాల్గొన్న 11 డివిజన్ ల 300 మంది క్రీడాకారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి అథ్లెటిక్స్ కంపెనీ స్థాయి పోటీలు మంగళవారం ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం లో అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్ పోటీలు ఇక్కడ జరిగాయి. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెం, 4x400 మీటర్లు, 4x100 మీటర్లు(4 గురు) రిలే రన్నింగ్,జావలిన్ త్రో, షాట్ పుట్, డిస్క్ త్రో, హేమర్ త్రో, 3000 మీటర్ల సైకిలింగ్ (మెన్), స్విమ్మింగ్ లో బట్టర్ ఫ్లై స్విమ్మింగ్, ఫ్రీ స్టై స్విమ్మింగ్, బ్యాక్ స్ట్రోక్ స్విమ్మింగ్, బ్రెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్, ఆర్చరీ (విలువిద్య), పోల్ వాల్ట్ జంప్, హై జంప్,





ట్రిపుల్ జంప్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బెల్లంపల్లి %డ% మందమర్రి, శ్రీరాంపూర్ ఒక జట్టు, ఆర్జీ-1%డ%2, ఆర్జీ-3%డ% భూపాలపల్లి జట్టు, మణుగూరు %డ% ఇల్లందు ఒక జట్టు, కొత్తగూడెం %డ% కార్పొరేట్ జట్లు నుంచి సుమారు 300 క్రీడాకారులు పాల్గొన్నారు. 28 రకాల క్రీడల పోటీలను నిర్వహించారు రాణి రుద్రమదేవి స్టేడియం క్రీడాకారులతో కళకళలాడింది. కాగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ.పీ.ఎస్.జి.ఏ) ప్రెసిడెంట్,ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్, ఎస్ఓటు జీ.ఎం గుంజపడుగు.రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్, ఆర్జీ-3 డివిజన్ అధికార ప్రతినిధి బి.సుదర్శనం, హానరబుల్ సెక్రటరీ, డీవైపీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స. శ్రీనివాస్, కో ఆర్డినేటర్ కె.వి. నరసింహారెడ్డి లు ఈ పోటీలను పర్యవేక్షించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మంథని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**సూర్య మంథని**



తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడిక్కడ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంగళవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించార్ను.అనంతరం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అపచారానికి తప్పకుండా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి సోమవారం తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహ ఏర్పాటు చేసి ప్రారంభించాడన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహమని ఆరోపించారు. ఎవరికైనా తల్లి ఒకటే ఉంటుందని అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం మార్చాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, కౌన్సిలర్ కాయతి సమ్మయ్య, నాయకులు ఆకుల రాజబాబు, విజయ్ కుమార్, తొంబరపు తిరుపతి, పోగుల సదానందం,పోలు కనకరాజు, గొబ్బూరి వంశీ ,మంథని లక్ష్మణ్ , వేముల లక్ష్మయ్య, బడికెల శ్రీనివాస్, బొడ్డు గణేష్, కనవేన కొమురయ్య, ఎగొలపు సమ్మయ్య,ఓదేలు,శ్రీనివాస్, కొండా రవీందర్, కడారి సంపత్ తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలు

**సూర్య -పెద్దపల్లి రూరల్**



ఈనెల 11, 12 తేదీలలో సీఎం కప్ పోటీలు పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఆర్డిఓ గంగయ్య తెలిపారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఎం కప్ పోటీలపై అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆసక్తిగల యువతి, యువకులు కబడ్డీ (మెన్ 85 కిలో, ఉమెన్75 కి.లో లోపు ) 12 మంది, ఖో ఖో 15 మంది, వాలీబాల్ 12 మంది 18 సంవత్సరాల లోపు ఉన్నవారు పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. సందేహాలు ఉన్నవారు పిడీలు సురేందర్ 8008816932, శైలజ 99890 67852 లను ను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై లక్ష్మణరావు ఎంఈఓ సురేందర్ కుమార్ పి.డి వేల్పుల సురేందర్ లు ఉన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లాస్థాయి కి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు. స్థానిక ధర్మారం మండల కేంద్రం లో ఈ నెల 9వ తేది సోమవారం రోజు మండల వనరుల కేంద్రం విద్యా శాఖ, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ధర్మారం ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి కి చెందిన రమ్య శ్రీమండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి కి ఎంపిక కావటం జరిగింది.రమ్య శ్రీ ఈ నెల 18వ తేది రోజు పెద్దపల్లి జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కి ధర్మారం మండలం తరుపున పాల్గొంటుంది అని, జిల్లా స్థాయి ఎంపిక పట్ల విద్యార్థినిని ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించి సర్టిఫికెట్ ను అందచేయటం జరిగింది.